
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

**** గరిష్ఠం 29.0 కనిష్ఠం 23.0

నల్లగొండ

5 ఆదివారం 28 సెప్టెంబరు 2025




ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.30 (305.6838)	4,19,598	4,19,598
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.10 (3.96)	44,922.31	41,448.29
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	168.568 (36.3663)	3,58,155	4,51,981

చికెన్ ధరలు | లైవ్ : రూ.135 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240

మూసీ ఉగ్రరూపం



కేతేపల్లి ప్రాజెక్ట్ నుంచి మూసీ పరవళ్లు

7

ఎగువన కురుస్తున్న వర్షాలతో మూసీ మహోగ్రరూపం దాల్చుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో వరద నీరు వచ్చి చేరుతోంది. కేతేపల్లి మండలం కాసనగోడు శివారు నుంచి భీమారం వరకుగల మూసీ ఉధృతంగా ప్రవహించింది. మూసీ నది వరద పొంగి పొర్లుతుండడంతో అధికారులు నదీ పరివాహక గ్రామాల్లో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. రెండు రోజుల పాటు నది పరిసరాల్లోకి పశువులు, జీవాలు రావద్దంటూ హెచ్చరిక జారీ చేశారు. - ఆంధ్రజ్యోతి-కేతేపల్లి

జాతీయ రహదారిపై రద్దీ



చౌటుప్పల్ పట్టణంలో వాహనాల రద్దీ

6

చౌటుప్పల్ పట్టణంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం పండుగ సెలవుల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నగరం నుంచి తెలంగాణ జిల్లాల్లోని ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలతో పాటు ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోని సొంతూళ్లకు వెళ్లే ప్రజలు బయలుదేరడంతో జాతీయ రహదారిపై వాహనాలు బారులుతీరాయి. ఆర్టీసీబస్‌లలో ఉచిత ప్రయాణం ఉండడంతో బస్‌స్టేషన్లలో మహిళలు అధికసంఖ్యలో కనిపించారు. - (ఆంధ్రజ్యోతి- చౌటుప్పల్ టౌన్, చౌటుప్పల్ రూరల్)



రిజర్వేషన్లు ఖరారు

పంచాయతీరాజ్ శాఖ అధికారులు శనివారం రిజర్వేషన్లు ఖరారు చేశారు. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.9కి అనుగుణంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ, ఎస్సీ వర్గాలకు 18శాతం, ఎస్టీలకు 9శాతం చొప్పున స్థానాలు కేటాయించారు. జడ్పీచైర్మన్ పదవులు మొదలుకొని, వార్డు సభ్యుల స్థానాలవరకు ఇదే ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించారు.
- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

- వార్డుమెంబర్ మొదలుకొని జడ్పీ చైర్‌పర్సన్ వరకు కేటాయింపులు పూర్తి
- ఏక్షణమైనా ఎన్నికల షెడ్యూల్
- నల్లగొండ జడ్పీ చైర్‌పర్సన్ ఎస్టీ మహిళకు

బీసీ రిజర్వేషన్ల జీవో కొట్టివేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రకటనలో శని రాత్రివరకు జాప్యం జరిగింది. ఈ కేసు విచారణను హైకోర్టు 8వ తేదీకి వాయిదా వేసిన తర్వాత, రాత్రికి ప్రభుత్వం రిజర్వేషన్ల గెజిట్ ప్రకటించింది. రిజర్వేషన్ల వివరాలు అందుబాటులోకి రావడంతో ఆశావాహు ల్లో కొందరిలో ఉత్సాహం నెలకొనగా, కొందరిలో అసంతృప్తి కనిపించింది. రాష్ట్రంలోనే అతిపెద్దదైన నల్లగొండ జడ్పీ చైర్‌పర్సన్ స్థానం ఎస్టీ మహిళకు దక్కింది. సూర్యాపేట బీసీ జనరల్, యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు కేటాయించారు. కీలకమైన రిజర్వేషన్ల వివరాలు అందుబాటులోకి రావడంతో ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వచ్చే అవకాశముందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి.

వార్డు మెంబర్ మొదలుకొని..

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను శనివారం ఖరారుచేశారు. బీసీలకు 42 శాతం, ఎస్టీలకు 9, ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్లతో స్థానాలను శనివారం ఖరారుచేశారు. మొత్తం స్థానాల్లో 50 శాతం మహిళలకు కేటాయించారు. 2018 రిజర్వేషన్ల విధానం ప్రకారం రొటేషన్ పద్ధతి అవలంబించి తాజా రిజర్వేషన్లు ఖరారుచేశారు. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా, బీసీలకు 2024 కులగణన ఆధారంగా రిజర్వేషన్లు వర్తింపజేశారు. రాష్ట్రంలోనే అతిపెద్దదైన నల్లగొండ జడ్పీ చైర్‌పర్సన్ స్థానాన్ని ఈ దఫా ఎస్టీ మహిళకు కేటాయించారు. అదేవిధంగా మొత్తం 33 జడ్పీటీసీ స్థానాలకు 16 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేశారు. ఎస్టీ మహిళలకు 2, ఎస్టీ(జనరల్)కు 3 సీట్లు, ఎస్సీ

- మిగతా 8వ పేజీలో...

మండలం	జడ్పీటీసీ రిజర్వేషన్	ఎంపీపీ రిజర్వేషన్
అడవిదేవులపల్లి	జనరల్ మహిళ	జనరల్ మహిళ
అనుముల	బీసీ మహిళ	బీసీ మహిళ
చందంపేట	జనరల్	జనరల్
చండూరు	జనరల్ మహిళ	జనరల్
చింతపల్లి	బీసీ	బీసీ
చిట్యాల	జనరల్	జనరల్
దామరచర్ల	జనరల్	జనరల్
దేవరకొండ	ఎస్టీ	ఎస్టీ మహిళ
గట్టుప్పల్	బీసీ	బీసీ మహిళ
గుడిపల్లి	బీసీ మహిళ	బీసీ మహిళ
గుండ్లపల్లి	ఎస్టీ మహిళ	ఎస్టీ
గుర్రంపోడు	బీసీ	బీసీ మహిళ
కనగల్	జనరల్ మహిళ	జనరల్ మహిళ
కట్టంగూరు	ఎస్సీ మహిళ	ఎస్సీ మహిళ
కేతేపల్లి	బీసీ	బీసీ మహిళ
కొండమల్లేపల్లి	ఎస్టీ	ఎస్టీ
మాడుగులపల్లి	బీసీ (మహిళ)	బీసీ
మర్రిగూడ	బీసీ (మహిళ)	బీసీ (మహిళ)
మిర్యాలగూడ	బీసీ (మహిళ)	బీసీ
మునుగోడు	ఎస్సీ	ఎస్సీ
నకిరేకల్	ఎస్సీ	ఎస్సీ (మహిళ)
నల్లగొండ	బీసీ (మహిళ)	బీసీ(మహిళ)
నాంపల్లి	బీసీ (మహిళ)	బీసీ
నార్కట్‌పల్లి	ఎస్సీ (మహిళ)	ఎస్సీ
నేరేడుగొమ్ము	జనరల్ (మహిళ)	జనరల్ (మహిళ)
నిడమనూరు	ఎస్సీ	ఎస్సీ
పీఏపల్లి	ఎస్టీ	ఎస్టీ (మహిళ)
పెద్దవూర	ఎస్టీ (మహిళ)	ఎస్టీ
శాలిగౌరారం	బీసీ	బీసీ
తిప్పర్తి	ఎస్సీ (మహిళ)	ఎస్సీ (మహిళ)
తిరుమలగిరిసాగర్	జనరల్	జనరల్ (మహిళ)
త్రిపురారం	బీసీ	బీసీ
వేములపల్లి	బీసీ	బీసీ

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు



ఇనుపాముల నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి

కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూరు, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో చేపట్టే మొక్కల పెంపకం పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని డీఆర్డీవో వై.శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూరు మండలాలలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల వెంట నీడనిచ్చే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రామాల్లోని ప్రతీ మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలిగా ఉండేలా చూడాలని సూచించారు.స్త్రీనిధి రుణాల రికవరీ పెంచాలన్నారు. జల సంచయ్ జల భగీరథ కార్యక్రమంలో నల్లగొండ జిల్లాకు జాతీయ అవార్డు రావడంతో ఎంతో సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట కేతేలప్లి ఏపీవో సురేందర్, ఐకేపీ ఏపీఎం మల్లేష్, నకిరేకల్ ఏపీడీ లక్ష్మీ నర్సింహారావు, ఏపీవో రమణయ్య, ఈసీ స్వాతి, సీటీప రమణ, ఫీల్డ్‌అసిస్టెంట్ రమాదేవి, రాజేష్, కట్టంగూరు ఎంపీడీవో జ్ఞాన ప్రకాశ్‌రావు, ఏపీడీ నర్సింహ్మారావు, డీపీఎం మోహన్‌రెడ్డి, ఎంఈవో అంజయ్య, ఎంపీవో స్వరూపరాణి, ఏపీవో రాంమోహన్, ఏపీఎం రాములు, టీఏలు, ఈసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మస్థైర్యం

డీవైఎస్‌వో అక్బర్ అలీ



తైక్వాండో జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో

నల్లగొండ స్పోర్ట్స్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మార్షల్ ఆర్ట్స్ క్రీడ ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని డీవైఎస్‌వో అక్బర్ అలీ అన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా తైక్వాండో అండర్- 14, 17 క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుంచే బాల, బాలికలకు ఆసక్తి ఉన్న క్రీడల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. నేటి సమాజంలో మార్షల్ క్రీడబాలికలకు ఎంతో అవసరమని, అనుకోకుండా ఎదురయ్యే ఘటలను సమర్థంగా ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ దగ్గుపాటి విమల మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు క్రీడా పోటీలు నిర్వహించి జాతీయ స్థాయి ఎదిగేవిధంగా తయారు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడిజిల్లా నుంచి అండర్-14, 17 విభాగంలో 150 మంది బాల, బాలికలు హాజరై క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. కేటరిరీల వారీగా సాగిన పోటీల్లో బాల, బాలికలు గెలుపుకోసం తీవ్రంగా పోటీపడ్డారు. గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ యూనస్ కమాల్, భువనగిరి, సూర్యాపేట జిల్లాల అసోసియేషన్ కార్యదర్శులు దశరథ రెడ్డి, కిరణ్ కుమార్, పీడీలు శంభులింగం, నాగరాజు, విజయ్‌పాల్, గఫార్, వెంకట్, శైలజ, కోచ్‌లు సుధాకర్, ప్రణీత్, రమేష్, ఫణీంద్ర పాల్గొన్నారు.

మదర్ డెయిరీ ఎన్నికల్లో

బీఆర్ఎస్ హవా

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్.. కాంగ్రెస్‌కు ఒక్కటే

యాదాద్రి, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మదర్ డెయిరీ డైరెక్టర్ల ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా కొనసాగింది. నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియల్ లిమిటెడ్ పాలకవర్గంలో మూడు డైరెక్టర్ స్థానాలకు పదవీకాలం ముగిసింది. శనివారం ఈ మూడు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం మూడు డైరెక్టర్ స్థానాలకు తొమ్మిది మంది బరిలో ఉన్నారు. వీరిలో రెండు జనరల్ డైరెక్టర్ స్థానాలకు ఐదుగురు, ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి నలుగురు బరిలో ఉన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు డైరెక్టర్(జనరల్), నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి ఎన్నికలు - మిగతా 7వ పేజీలో...

పరిశోధనలకు పట్టం

- కేఎన్ఎం డిగ్రీ కళాశాల చరిత్రలో కలికితురాయి
- అర్థశాస్త్ర విభాగానికి అరుదైన గౌరవం



7

కేఎన్ఎం డిగ్రీ కళాశాల

పేదల సంక్షేమానికి పెద్దపీట

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ



ఇందిరమ్మ ఇళ్ల పట్టా అందజేస్తున్న మంత్రి, ఇంటి ప్రారంభం అనంతరం స్టౌ వెలిగిస్తున్న కోమటిరెడ్డి

కనగల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలంలోని తేలకంటిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. లబ్ధిదారులతో గృహప్రవేశం చేయగా వారికి పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. తేలకంటిగూడెంలో 107 మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచైనట్లు తెలిపారు. పండుగ వాతావరణంలో లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించి వారికి ఇళ్ల పట్టాలు అందజేసినట్లు తెలిపారు. తేలంకంటిగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. దర్వేశీపురం నుంచి తేలకంటిగూడెం స్టేజీ వరకు రూ.20 కోట్లతో బీటీ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తానన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్ఎల్‌బీసీని రెండేళ్లలో పూర్తి చేయిస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, డీటీ పార్వతమ్మ, ఎంపీవో వీరబాబు, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, ఆర్బీఏ సభ్యుడు రాజారెడ్డి, ఆత్మ చైర్మన్‌గోలి జగాల్‌రెడ్డి, బిళ్లపాటి మోహన్‌రెడ్డి, కార్యదర్శి క్రాంతి పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారెడ్డిగూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలు గుడిసెల్లో నివసించవద్దని ప్రభుత్వ నిర్ణయమని పేర్కొన్నారు. నల్లగొండ మండలంలో వంద కోట్ల రూపాయలతో డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు.

సాంకేతిక కోర్సుల శిక్షణతో ఉద్యోగ అవకాశాలు

వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐటీఐ ప్రాంగణంలో సుమారు రూ. 42.5 కోట్లతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పట్టకుండా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

తెలంగాణ కోసం పోరాడిన గొప్ప వ్యక్తి లక్ష్మణ్‌బాపూజీ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన జిల్లా కేంద్రంలో ని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీని ఆదర్శనీయుడని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన పేరుపై ఆడిటోరియాన్ని కట్టిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఇన్‌చార్జి డీఆర్‌డీవో అశోక్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, ఏటీసీ ప్రిన్సిపాల్ నరసింహచారి, లైబ్రరీ చైర్మన్ ఆఫీజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, టీజీఐబీసీ జోనల్ మేనేజర్ సంతోష్‌కుమార్, బీసీ సంక్షేమసంఘం ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా..



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. కనగల్‌లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

చినుకులు అధికం..

దిగుబడి నిరాశాజనకం

- బంతి పూల దిగుబడిపై అధిక వర్షాల ప్రభావం
- పెట్టుబడి కూడా వచ్చేలా లేదు : రైతులు



6

సంస్కృతీ, సంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రాధాన్యం

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి

నల్లగొండ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చి క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆటా- పాటతో ఆనందంగా గడిపారు. మహిళలందరికీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు దుబ్బ రూప, గాజుల సుకన్య, కందిమల్ల నాగమణిరెడ్డి, జాను, సుజాత, నాంపల్లి భాగ్య, సదాలక్ష్మి, జానకి, జయమ్మ, లక్ష్మీబాయి, సజాత, సరస్వతి, రుద్రమ్మ, తులసి, నిర్మల, హైమావతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.



మంత్రి క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న మహిళా సంఘం నాయకురాళ్లు

బీఆర్ఎస్ నేత హరీష్‌రావు పేరిట బెదిరింపులు

'సెయింట్ మేరీస్' సంస్థల గోడలు, సెక్యూరిటీ పోస్ట్ ధ్వంసం


విలేకరులతో మాట్లాడుతున్న విద్యాసంస్థల చైర్మన్ కేవీకే.రావు

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామ శివారులోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాల, సెయింట్ మేరీస్ రీహాబిలిటేషన్ యూనివర్సిటీ సంస్థపై కొందరు దౌర్జన్యానికి పాల్పడ్డారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కేవీకే.రావు తెలిపారు. దేశ్‌ముఖి సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కాలేజీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ్‌ముఖి గ్రామం ప్రధాన రహదారి సమీపంలోని సర్వే నెంబరు 13, సర్వే నెంబరు 187, సర్వే నెంబరు 191లో తమ విద్యాసంస్థలకు మొత్తం 28 ఎకరాల స్థలం ఉందని తెలిపారు. రహదారికి పక్కనే సెయింట్ మేరీస్ సంస్థకు ఆనుకుని ఉన్న భూముల్లో తమకు చెందిన భూములు ఉన్నాయని, వాటిని కొనుగోలు చేయాలని హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్వరరావు, వెంకటరామారావులు కొంతకాలంగా యాజామాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ స్థల వివాదం కోర్టులో ఉందని చైర్మన్ తెలిపారు. అయితే శనివారం ఉదయం శివ, శంకర్, రవిలు తమ సంస్థకు సంబంధించిన స్థలంలోకి చొరబడి, ఎక్స్‌కవేటర్‌తో ఆవరణలోని గోడలను, సెక్యూరిటీ పోస్ట్‌ను ధ్వంసం చేశారని తెలిపారు. తాము బీఆర్ఎస్ నేత హరీష్‌రావు, వినోద్‌కుమార్‌లకు సంబంధించిన బంధువులకు చెందినవారమని, భూవివాదాన్ని సత్వరమే పరిష్కరించుకోవాలని బెదిరించారన్నారు. ఈ వివాదంపై చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డికి, పోచంపల్లి ఎస్ఐ భాస్కర్‌రెడ్డికి ఫిర్యాదు చేశామన్నారు. బీఆర్ఎస్ నేత హరీష్‌రావు పేరు చెప్పి తమ సంస్థపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సెలవుల్లో పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలి


చెరువును పరిశీలిస్తున్న సీఐ మన్మథకుమార్

చౌటుప్పల్ టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సెలవుల్లో పిల్లలను చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని లక్కారం చెరువును శనివారం ఆయన పరిశీలించారు. చెరువులోకి ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహాన్ని సీఐ అంచనావేశారు. మండలంలోని డీ నాగారం, మల్కాపురం, కైతాపురం చెరువులు అలుగుపోస్తుండడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రధానంగా చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఐ సూచించారు. సీఐ వెంట ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ ఉపేందర్ ఉన్నారు.

చినుకులు అధికం.. దిగుబడి నిరాశాజనకం

● బంతి పూల దిగుబడిపై అధిక వర్షాల ప్రభావం ● పెట్టుబడి కూడా వచ్చేలా లేదు : రైతులు

అధికవర్షాలు బంతిపూల సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొగ్గదశలో ఉండగానే తరుచూ భారీ వర్షాలు కురవడంతో మొక్కలు ఎదగకపోవడం, పూలు వాడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితులు లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-తుర్కపల్లి)

కొన్నేళ్లుగా రైతులు సంప్రదాయ సాగును వదులుకుని ఆదాయం సమకూర్చే వాణిజ్య పంటల సాగును చేపడుతున్నారు. సంప్రదాయ పంటలు సాగుచేసే బదులు మార్కెట్‌లో పూలు, కూరగాయలకు డిమాండ్ ఉండటంతో వాటి సాగువైపు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇటీవల ఆకుకూరలు, కూరగాయల తోటలతో పాటు బంతి పూల సాగును చేపడుతున్నారు. ఇదిలా ఉండగా బంతిపూల సాగులో యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లో గిరిజన రైతులే ఎక్కువగా ఉన్నారు. ప్రతియేటా ఎంగిలిపువ్వు, సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకుని సాగుకు శ్రీకారం చుడతారు. తుర్కపల్లి మండలంలోని నాగాయపల్లి, పల్లెపహడ్, గోపాలపూర్, ధర్మారం, రామోజీనాయక్‌తండా, మర్రికుంటతండా,


రామోజీనాయక్ తండాలో పూత సరిగ్గా లేని బంతితోట

మోతీరాంతండా, దయ్యంబండతండా గ్రామాల్లో 100ఎకరాలకు పైగా రైతులు బంతి సాగు చేశారు. అదేవిధంగా బొమ్మల రామారం మండలం బోయిన్‌పల్లి, తిమ్మాపూర్, ప్యారారం, చీకటిమామిడి, దేవుని తండా, గోవింద్‌తండా, పిల్లిగుడ్లతండా, కాండ్లకుంటతండా గ్రామాల్లో 150 ఎకరాల వరకు బంతి సాగు చేశారు.

తెరిపివ్వని వర్షాలు..

ఈ ఏడాది అధికవర్షాలు కురుస్తుండడంతో కొన్ని తోటల్లో బంతి మొగ్గ దశలోనే, కొన్నితోటల్లో పూలుపూసినప్పటికీ వర్షాలకు పువ్వు దెబ్బతిని వాడిపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సమీపిస్తున్న తరుణంలో బంతి పూల దిగుబడి ఆశాజనకంగా లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సాగు మొదట్లో వర్షాలు లేక ఇబ్బంది రైతులు ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో వరుసగా కురుస్తున్న వర్షాలకు మొక్కలు, పూలు ఎదగలేకపోతున్నాయి. దీంతో దిగుబడి చాలామేరకు తగ్గే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

అర ఎకరానికే రూ.40 వేలు

అర ఎకరం బంతిపూల సాగుకు రూ.40 వేల వరకు ఖర్చు వస్తుందని రైతులు తెలిపారు.దున్నకానికి రూ.12 వేలు, అడుగు మందులు, పంట ఎదుగుదలకు ఉపయోగపడే స్ప్రే మందులకు రూ.10వేలు, కలుపు(రెండుసార్లు) తీయడానికి రూ.6వేలు, బంతి విత్తనాలు ఎకరాకు 4 ప్యాకెట్లు ఒక్కో ప్యాకెట్‌కు రూ.2వేల చొప్పున మొత్తం రూ.8వేలు, నారును నర్సరీల్లో పెంచడానికి ఒక ట్రేకు రూ.200 చొప్పున నాలుగు ట్రేలకు రూ.800లు ఖర్చు వస్తుందంటున్నారు. జూన్ నెలాఖరులో నారును పెంచి జూలై మొదటి వారంలో మొక్కలను నాటుతారు.సెప్టెంబరు మొదటి వారం నుంచి అక్టోబరు రెండో వారం వరకు పంట చేతికి వస్తుంది.

అధికవర్షాలతో పంట ఆశాజనకంగా లేదు



ఈ ఏడాది అధికవర్షాలు కురుస్తుండడంతో బంతి సాగుకు అనుకూలంగా లేదు. చేను ఎదుగుదల లేకపోవడంతో పూత తొందరగా రాలేదు. వర్షాల కారణంగా బంతి పూలు దెబ్బతిని తాజాగా ఉండాల్సిన పూలు వాడిపోతున్నాయి. గత ఏడాదిలో బంతి సాగుతో లాభాలు పొందాం. ఈ ఏడాది పండుగల సీజన్ దాటాక పూలు చేతికొస్తే ఏంలాభం ఉండదు. సాగు కోసం చేసిన పెట్టుబడి కూడా వస్తుందో లేదోనన్న ఆందోళన మొదలైంది. వ్యవసాయాన్ని ఉపాధి హామీ పథకం కింద చేర్చి కూలీలతో పనులు చేయించి రైతులకు తోడ్పాటును అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

బానోత్ శంకర్‌నాయక్, రామోజీనాయక్‌తండా, తుర్కపల్లి మండలం

నేల వారుతున్న బంతి మొక్కలు



అధిక వర్షాలతో బంతి మొక్కలు ఎదగలేదు. నేలబారుతున్నాయి. ఒక మొక్క కిలో పూలు పూయల్సి ఉండగా పావు కిలో పూలు కూడా పూయలేదు. పూసిన పూలు కూడ పెద్ద పరిమాణంలో లేవు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన భారీ వడగళ్ల వర్షానికి వరి పంట పూర్తిగా రాలిపోగా, టమాటా తోట పూర్తిగా దెబ్బతిని నష్టపోయా. ఇప్పుడు బంతి సాగు చేస్తే అధిక వర్షాలకు దెబ్బతింది. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు విత్తనాలు, డ్రిప్ పైపులు, స్ప్రింకర్లను ఉచితంగా అందించాలి.

వాంకుడోతు తార, దయ్యంబండతండా, తుర్కపల్లి మండలం


విద్యార్థికి నియామకపత్రం అందజేస్తున్న యూనిటీ కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

మెడ్‌ప్లస్‌కు యూనిటీ ఫార్మా విద్యార్థుల ఎంపిక

భువనగిరి గంజ్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఫార్మారంగంలో విద్యార్థులు మరింత రాణించాలని యూనిటీ ఫార్మసీ కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మునిసిపల్ పరిధిలోని రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం మూడో నియామకాల ప్రక్రియలో 36మంది ఫార్మానిస్టులను నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ కళాశాల ప్రాంగణంలో ఎంపిక చేయగా, అర్హత పత్రాలను అందజేసి, మాట్లాడారు. ఫార్మా విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, డైరెక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, సోమ చంద్రుడు, పీజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఏవో సునీత, అధ్యాపకులు ఇస్మాయిల్, అనిత, రాజీవ్, నాగరాజు, అహ్మద్, ప్రియాంక, అమర్నాథ్, పారిజాత, అమూల్య. మహేష్, రవీందర్, కృష్ణ, మెడ్‌ప్లస్ బృందం పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రాజాపేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథ్‌పూర్ వాగు నుంచి శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

పోచంపల్లి పీఏసీఎస్ జిల్లాలోనే అగ్రస్థానం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాసంగి సీజన్‌లో 3.60 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి పోచంపల్లి పీఏసీఎస్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా నూతనంగా షెడ్లను నిర్మించామన్నారు. సహకార సంఘాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. సొంత నిధులతో ప్రహరి, గోదామును రూ.50 లక్షలతో చేపట్టామన్నారు. సమావేశంలో వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కార్యదర్శి సద్దిపల్లి బాల్‌రెడ్డి, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, రామసాని చంద్రశేఖర్ రెడ్డి, సిద్దగోని రాజమల్లయ్యగౌడ్, మైల గణేష్, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, కూసుకుంట్ల అలివేలు మంగ కొండల్‌రెడ్డి, ఎడ్ల సహదేవ్, కంబాలపల్లి సత్తయ్య యాదవ్, గుర్రం నర్సిరెడ్డి, సిబ్బంది శ్రీధర్‌రెడ్డి, నాని, ఇబ్రహీం పాల్గొన్నారు.

పాతకక్షల నేపథ్యంలోనే హత్య


శివకుమార్(ఫైల్‌ఫొటో), సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ నర్సింహ

సూర్యాపేట రూరల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : 'అన్నా నన్ను కొడుతున్నారు, వచ్చి రక్షించన్నా' అని స్నేహితుడు ఫోన్ రాగానే వెళ్లిన వ్యక్తి నమ్మిన వ్యక్తుల చేతుల్లోనే హత్యకు గురయ్యాడు. పాతకక్షల నేపథ్యంలో స్నేహితులే ఈ దారుణానికి ఒడిగట్టారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన పట్టణంలో సంచలనంగా మారింది. ఎస్ఐ బాలునాయక్, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన సారగండ్ల శివకుమార్ గతంలో పలు వివాదాల్లో ఉన్నాడు. కొన్నాళ్ల కిందట ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ హత్యోదంతంలో పెద్ద లింగస్వామితో పాటు శివకుమార్‌పై కేసు నమోదైంది. ఈ దాడికి సంబంధించిన డబ్బులు లింగస్వామికి శివకుమార్ ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంలో తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో కొన్నేళ్ల కిందట శివకుమార్‌పై లింగస్వామి సూర్యాపేటలో హత్యాయత్నం చేయగా అతడిపై కేసు నమోదైంది. ఈ నెల 26(శుక్రవారం మధ్యాహ్నం)న పట్టణంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఇదిలా ఉండగా శివకుమార్ తన స్నేహితుడు మాతంగి మధుతో ఓ వివాదంలో ఇద్దరి మధ్య అభిప్రాయబేధాలు వచ్చాయి. అయితే దీనిని మధు మనసులో పెట్టుకున్నాడు. అంతకుముందు పరిచముండటంతో మధు, లింగస్వామిలు కలిసి శివకుమార్‌ను అంతమొందించాలని భావించారు. ఇందుకోసం మరో ఇద్దరితో కలిసి పథకం పన్నారు. ఆ మేరకు అనుమానించతగిన వైరం లేని మధు శుక్రవారం రాత్రి శివకుమార్‌కు ఫోన్ చేశాడు. కుసుమవారిగూడెం వద్ద ఉన్న వైన్స్ ఎదురుగా ఉన్న హోటల్‌కు రావాలని మాట్లాడాల్సి ఉందన్నాడు. తాను అప్పుడే పనులకు వెళ్లి వచ్చానని, రాలేనని శివకుమార్ తెలిపాడు. అయినప్పటికీ వినకుండా ఫోన్లు చేశారు. ఈ క్రమంలో మాట్లాడేందుకు వచ్చిన తనను కొడుతున్నారని, వచ్చి కాపాడాలంటూ మధు ఫోన్‌లో శివకుమార్‌ను వేడుకున్నాడు. దీంతో ఇంటి నుంచి బయలుదేరుతున్న శివకుమార్‌ను భార్య వారించింది. అయినప్పటికీ స్నేహితుడి కోసం బయలుదేరాడు. హోటల్‌లోకి వెళ్లిన శివకుమార్‌పై అప్పటికే పథకం ప్రకారం తెచ్చుకున్న కత్తులు, గొడ్డలతో మధు, లింగస్వామి, మరో ఇద్దరు కలిసి పాశవికంగా దాడి చేసి హత్య చేశారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. శివకుమార్‌తో భార్య అఖిలతో పాటు ఆరేళ్ల కుమారుడు, మూడేళ్ల కుమార్తె ఉన్నారు. అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

సూర్యాపేటలో శివకుమార్ హత్యకు గురైన ఘటనా స్థలాన్ని ఎస్పీ కొత్తపల్లి నర్సింహ శనివారం పరిశీలించారు. హత్య జరిగిన తీరును డీఎస్పీ, సీఐలను అడిగితెలుసుకున్నారు. ఆధారాలు, సాక్ష్యాలు సేకరించి నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలన్నారు. ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తప్పన్నారు. హంతకులను పట్టుకోవడానికి మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ప్రకటించారు. ఆయన వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు రాజశేఖర్, వెంకటయ్య, ఎస్ఐ బాలునాయక్ సిబ్బంది ఉన్నారు.

పురాతన శివలింగం విక్రయానికి యత్నం

● 2023లో బైరంవాని చెరువు శివాలయంలో అపహరణ

● ఎల్‌బీనగర్‌లో నలుగురు సభ్యుల ముఠా అరెస్ట్

కొత్తపేట, దామరచర్ల సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్‌లో నలుగురు నిందితుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 13వ శతాబ్దానికి చెందిన పురాతన శివలింగం, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌హెచ్‌వో వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పురాతన శివలింగాన్ని రూ.2 కోట్లకు విక్రయించడానికి ఓ ముఠా యత్నిస్తోందని సమాచారం అందింది. ఎల్‌బీనగర్ పరిధిలోని ఓ ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారివద్ద ఉన్న చారిత్రక పురాతన శివలింగాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండుకు తరలించారు. ప్రధాననిందితుడు ధీరావత్ నరేందర్ నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కల్లెపల్లి బంగారు మైసమ్మ గుడిలో పూజారి. మందకోట ఇమాన్యుయల్ (30)రాజేంద్రనగర్‌లో ఉండే భూగర్భ జలాల/బోర్‌వెల్ సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. మేడ్చల్ మౌలాలి బోడెబండకు చెందిన పబ్బోజు బ్రహ్మాచారి కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్నారు. మిర్యాలగూడలో ఉం టున్న తుంగతుర్తికి చెందిన పోలేపల్లి సుధాకర్ ఆర్టీసీ డ్రైవర్ ఇమాన్యుయల్ తరచూ నరేందర్ పూజారిగా ఉండే బంగారు మైసమ్మ గుడికి వెళ్లే వారు. అతడికి పూజారి నరేందర్ స్నేహితుడయ్యాడు. పోలేపల్లి సుధాకర్ నరేందర్‌కు చిన్ననాటి మిత్రుడు. వారికి పబ్బోజు బ్రహ్మాచారి కూడా స్నేహితుడే. నలుగురూ ఆర్థి సమస్యలతో సతమతమవుతున్నారు. సమస్యల నుంచి గట్టెక్కడానికి సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. 2023లో బైరంవానిచెరువు వద్ద పాడుబడిన శివాలయంలో ఓ శివలింగం ఉందని నరేందర్ గుర్తించాడు. విషయాన్ని ఆతడు ఇమాన్యుయల్‌తో చర్చించాడు. అదే ఏడాది మధ్య రాత్రి ఆ పురాతన పాడుపడిన ఆలయంలోని శివలింగాన్ని పెకిలించి బాచుపల్లిలోని ఓ ఇంట్లో కొన్ని నెలలపాటు దాచారు. తర్వాత లింగాన్ని అందజేసి, విక్రయించే బాధ్యతను పబ్బోజు బ్రహ్మాచారికి అప్పగించారు. అది చాలా పురాతనమైందని, మహిమగల లింగమని నమ్మించి విక్రయించే యత్నం చేస్తున్నారు. ఆ శివ లింగాన్ని ఎల్‌బీనగర్ పరిధిలో ఓ ప్రాంతంలో దాచారని, సమాచారం అందడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. శివ లింగాన్ని, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

జాతీయ రహదారిపై పండుగ రద్దీ


పంతంగి వద్ద టోల్‌గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

చౌటుప్పల్ టౌన్, చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, పట్టణ పరిధిలోని హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి(65)పై శనివారం పండుగ సెలవుల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నగరం నుంచి తెలంగాణ జిల్లాలోని ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు సొంతూళ్లకు బయలుదేరడంతో జాతీయ రహదారిపై వాహనాలు బారులుదీరాయి. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పాటు ఉద్యోగులకు సైతం వరుస సెలవులు వస్తుండడంతో సొంతూళ్ల వైపు దృష్టి సారించారు. చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్లలో కూడా వాహనాలు పరుగులు తీశాయి. ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ప్రయాణికులు కిటకిటలాడారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండడంతో బస్‌స్టేషన్‌లో మహిళలు పెద్దసంఖ్యలో కనిపించారు. హైవేపై కూడ ఐదారు ప్రాంతాల్లో వాహనాల కోసం ప్రయాణికులు గుంపులు, గుంపులుగా నిరీక్షించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొద్దిపాటి ముసురు కురియడంతో ప్రయాణికులు కొంత ఆందోళనకు గురయ్యారు. హైవేపై ఉన్న మూడు జంక్షన్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు వర్షంలో తడుస్తూ విధులను నిర్వహించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. జాతీయ రహదారిపై మొబైల్ పోలీసులు టీంలు తిరుతూ వాహనాలు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలపకూడదని సూచించారు.

టోల్‌గేటు వద్ద రద్దీ

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద ట్రాఫిక్ రద్దీ నెలకొంది. టోల్‌గేట్ వద్ద వాహనాలు బారులుతీరాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. 16గేట్లకు 10గేట్ల ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. 10గేట్లు ఓపన్ చేయడంతో వాహనాలు నెమ్మదిగా విజయవాడ వైపు బయలుదేరాయి. సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా దసరా నేపథ్యంలో శనివారం అదనంగా 10వేలకు పైగా వాహనాలు విజయవాడ వైపు వెళ్లాయి. ట్రాఫిక్ నియంత్రణకు స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, టోల్‌గేటు సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి


అండాలు మృతదేహం

రాజాపేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : బతుకుదెరువు కోసం వచ్చిన మహిళ విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో శనివారం జరిగింది. ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం గొరైంకలపల్లి గ్రామానికి చెందిన సంపంగి తిరుపతి, అండాలు(50) దంపతులు కుమారుడు అంజితో కలిసి రాజాపేట మండలకేంద్రానికి 15రోజుల క్రితం బతుకుదెరువు కోసం వలస వచ్చారు. బండకొట్టే పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు మండల కేంద్రంలోని కుమ్మరికుంట వద్ద నివాసముంటున్నారు. అండాలు రోజులాగే శనివారం ఉదయం తమ పొరుగున ఉన్న గొల్లైన రాములు ఇంటి నుంచి నీళ్ల తీసుకుని వస్తుండగా ఇంటి పక్కనున్న విద్యుత్ తీగ తగిలింది. తీగను చేతితో ఎత్తే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అండాలు భర్త తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య


బాల్ద రమ్య(ఫైల్)

రాజపేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో జరిగింది. ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన బాల్ద శ్రీశైలానికి జనగామ జిల్లా సిరిపురం గ్రామానికి చెందిన రమ్య(35)తో 13ఏళ్ల కిందట వివాహమైంది. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొంత కాలంగా రమ్య కడుపునొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతోంది. తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీవ్రమైన కడుపుకొప్పి రావడంతో భరించలేక మనస్తాపంతో ఉరి వేసుకుంది. తండ్రి దయా భిక్షపతి పిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

తల్లి కోరిక నెరవేర్చిన కుమార్తె

మృతదేహం నార్కట్‌పల్లి కామినేని వైద్యకళాశాలకు అప్పగింత


సువర్ణ(ఫైల్)

నకిరేకల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : తల్లి కోరిక మేరకు ఆమె మృతదేహాన్ని కుమార్తె వైద్యకళాశాలకు అప్పగించింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా హోటల్ నిర్వహించే పారిజాతంకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య సువర్ణకు ఒక కుమార్తె, రెండో భార్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నాయి కొన్నేళ్ల కిందట పారిజాతం మృతి చెందాడు. అనారోగ్యంతో శనివారం సువర్ణ(65) మృతి చెందింది. తన మృతదేహాన్ని వైద్యకళాశాల విద్యార్థుల ప్రయోగాల కోసం ఇవ్వాలన్న సువర్ణ కోరిక మేరకు కుటుంబ సభ్యులు స్థానిక లయన్స్ క్లబ్‌కు సమాచారం అందించారు. వారి సమాచారంతో లయన్స్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆమె నేత్రాలు సేకరించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని నార్కట్‌పల్లి వైద్యకళాశాలకు అప్పగించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, వృద్ధాశ్రమ ట్రస్ట్ చైర్మన్ రామ్మోహన్‌రావు, కార్యదర్శి సూర్యచందర్‌రావు పాల్గొన్నారు.

ఆలయ హుండీలో నగదు చోరీ


హుండీని ధ్వంసం చేసిన దొంగలు

పెద్దవూర, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని దుండగలు ఆలయంలోని హుండిలో గల నగదును చోరీ చేసిన సంఘటన మండలంలోని తెప్పలమడుగు గ్రామ శివారులోగల శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగలు చొరబడి ఆలయ ఆవరణలో ఉన్న హుండి తాళాలు పగులగొట్టి అందులోని సుమారు రూ.10వేల నగదును చోరీ చేసినట్లు తెలిపారు. కాగా ఈనెల 27న ఉదయం ఆలయాన్ని శుభ్రం చేయడానికి వచ్చిన జానపాటి వెంకన్న హుండి తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించి వెంటనే ఆలయ చైర్మన్ యాదాల గంగరాజుకు సమాచారం అందించగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దవూర పోలీసులు తెలిపారు.

రూ.40కోట్లు మాఫీ చేసేందుకు కృషి


భూదాన్‌పోచంపల్లిలోని చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ హయాంలో చేనేత సహకార సంఘాలకు సంబంధించిన క్యాష్ క్రెడిట్ రుణాలు రూ.40కోట్ల మేరకు ఉన్నాయని, ఈ రుణాలు మాఫీ చేసేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని చేనేత సహకార సంఘం 69వ వార్షిక సర్వసభ్య సమావేశం సంఘం పీఏసీ చైర్మన్ భారత వాసుదేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత సంఘం అభివృద్ధికి పారిశ్రామికులు, పాలకమండలి సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మార్కెట్‌కు అనుగుణంగా చేనేత కళాకారులు వినూత్న డిజైన్లను రూపొందించాలన్నరు. చేనేత రంగం సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్మికులను ఆదుకునేందుకు వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, టైఅండ్‌డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, మార్కండేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ డాక్టర్ సీత సత్యనారాయణ, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

‘మూసీ’ ఉగ్రరూపం

● రుద్రవెల్లి-జూలూరులో లెవల్ బ్రిడ్జిని ముంచెత్తిన వరద ● బీబీనగర్-పోచంపల్లి మధ్య రాకపోకలు బంద్ ● నీటి మునిగిన మూసీ ఆనుకుని ఉన్న పంట పొలాలు



యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ ఉగ్రరూపం

బీబీనగర్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో మూసీ ఉగ్రరూపం దాల్చింది. హైదరాబాద్ ఎగువ పరిసరా ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలకు ఎప్పుడూ లేని విధంగా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. హైదరాబాద్ నగరంలోని హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, హుస్సేన్‌సాగర్ తదితర జలాశయాల నుంచి పూర్తిగా గేట్లు తెరిచి దిగువనున్న మూసీకి నీటిని విడుదల చేస్తుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దులోని మక్తానంతారం కత్వా నుంచి మొదలు దిగువనున్న వలిగొండ మండలం భీమలింగం కత్వా వరకు మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మార్గంలో రుద్రవెల్లి- జూలూరు మధ్యలో లెవల్ బ్రిడ్జిపై నుంచి సుమారు ఆరుగేట్ల ఎత్తులో ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ముందుగానే అప్రమత్తమైన పోలీసు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపి సిబ్బందిని కాపలా ఉంచారు. ఈ మార్గం గుండా హైదరాబాద్, భువనగిరి తదితర ప్రాంతాలకు వ్యాపారరీత్యా, ఉద్యోగం రాకపోకలు కొనసాగించే సుమారు 30గ్రామాల ప్రజలు మక్తానంతారం- పిలాయిపల్లి, భట్టుగూడెం-పెద్దరావులపల్లి మార్గాల గుండా రాకపోకలు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మూసీ పరవళ్లు తొక్కుతుండడంతో బీబీనగర్ మీదుగా భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ ప్రాంతాలకు నడిచే యాదగిరిగుట్ట ఉప్పల్ డిపో ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఒకటి రెండు బస్సులను కుదించి రుద్రవెల్లి వరకు నడుపుతున్నారు. మూసీ వరద ఉధృతి కారణంగా బీబీనగర్, పోచంపల్లి పరిధిలోని ఆయకట్టు గ్రామాలైన మక్తానంతారం, రుద్రవెల్లి, చిన్నరావుల పల్లి, భట్టుగూడెం, గుర్రాల దండి గ్రామాల పరిధిలో వందలాది ఎకరాల వరి పంట నీట మునిగింది. పొట్టకు వచ్చిన వరి పంటను వరద నీరు ముంచెత్తింది.

సూర్యాపేట-మిర్యాలగూడెం రూట్‌లో బస్సు సర్వీసులు రద్దు

కేతేపల్లి: కేతేపల్లి మూసీ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం రాత్రి నుంచి ప్రాజెక్టు 9క్రస్టుగేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 17వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఎగువ నుంచి వరద నీరు భారీగా వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని దిగువకు విడుదల చేస్తూ వచ్చారు. శనివారం ఉదయం నుంచి గంట గంటకూ ఎగువ నుంచి వచ్చే వరద నీటి ఉధృతి పెరుగుతూ వచ్చి శనివారం సాయంత్రానికి ఇన్‌ఫ్లో 41448.29క్యూసెక్కులుగా నమోదైంది. కాసనగోడు శివారు నుంచి భీమారం వరకు గల మూసీ నది వరద నీటితో ఉధృతంగా ప్రవహించింది. శనివారం రాత్రి పొద్దుపోయే వరకు ఇదే రీతిలో నీటి విడుదల కొనసాగింది.

ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

మూసీ నది వరద పొంగి పొర్లుతుండడంతో అధికారులు నదీ పరివాహక గ్రామాల్లో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. రెండు రోజుల పాటు నది పరిసరాల్లోకి పశువులు, జీవాలు రావద్దంటూ ఆయా గ్రామాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపుల ద్వారా శుక్రవారం రాత్రి నుంచి హెచ్చరికల సందేశాలు పంపించారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని రత్నపురం, రామారం, టేకుమట్ల, కాసరబాద, పెన్‌పహాడ్ అనాజిపురం, అనంతారం, దోసపహాడ్, దాచారం, సజ్జపురం, ఎల్లారం, సోమారం, చింతకుంట్ల, మూసీఒడ్డు సింగారం, ఎల్లాపురం, శూన్యంపహాడ్, నల్లగొండ జిల్లా పరిధిలోని బొప్పారం, కాసనగోడు, చీకటిగూడెం, ఉప్పలపహాడ్, కొత్తపేట, కొప్పోలు, భీమారం, ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం, రావులపెంట, నర్సింహులగూడెం, తక్కెళ్ళపహాడ్, తడకమళ్ళ, కాల్వపల్లి ఆలగడప, ముల్కలకాల్వ, రాయినిపాలెం, కేశవాపురం, తుంటకుంటవిల్లా, వాడపల్లి, వజీరాబాద్ తదితర గ్రామాల ప్రజలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆయా గ్రామాల ప్రజలను కోరారు. ఆయా గ్రామాల రైతులు తమ పాడి పశువులు, మేకలు, గొర్రెలు, వ్యవసాయ పశువులను మేతకు, తాగునీటికి మూసీ నది పరిసరాల్లోకి రాకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.

● సూర్యాపేట-మిర్యాలగూడెం పట్టణాల మధ్య భీమారం మీదుగా గల రహదారిపై శుక్రవారం రాత్రి నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రూట్‌లో భీమారం గ్రామ శివారులో మూసీ నదిపై ఉన్న లోలెవల్ కాజ్‌వేపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ రూట్‌లో ఆర్టీసీ బస్సు సర్వీసులను ఆయా డిపోల అధికారులు శుక్రవారం సాయంత్రం నుంచి రద్దు చేశారు. స్థానికులు రహదారి మీదుగా ప్రయాణించకుండా ఉండేందుకు గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌ను అడ్డుపెట్టారు.

వంతెన వద్ద పోలీసుల పహారా

నార్కట్‌పల్లి: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు-పొడిచేడు గ్రామాల మధ్యన ఉన్న మూసీ వాగు శనివారం ఉదయం నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. నార్కట్‌పల్లి మండల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, నార్కట్‌పల్లి ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్, ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తమై బ్రిడ్జి వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు వంతెన వద్ద పహారా కాస్తున్నారు. బ్రిడ్జిపై రాకపోకలు సాగించే వాహనదారులు, సందర్శకులు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. వరద ఉధృతి పెరిగితే వంతెనపై నుంచి రాకపోకలు నిలిపివేయనున్నారు.



నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు మూసీ వంతెనకు చేరువలో ప్రవహిస్తున్న వాగు

తిప్పర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలోకి వర్షపు నీరు

తిప్పర్తి: నల్లగొండ జిల్లా తిప్పర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలోకి నీరు చేరింది. ఉపకేంద్రంలోకి నీరు రావడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది. నూతనంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలివేయడంతో ఈ సమస్య ఏర్పడింది. రోడ్డు విస్తరణలో భాగంగా పంట పొలాల నుంచి వెళ్లే నీరు గతంలో మాదిరిగా నాళాలోకి వెళ్లకుండా రోడ్డుకు పోసిన మట్టి ఎత్తుగా పోయడంతో రోడ్డు పక్కన నీరు నిలిచి సబ్‌స్టేషన్‌లోకి వెళ్తోంది.



తిప్పర్తి సబ్‌స్టేషన్ ఆవరణలోకి చేరిన వర్షపు నీరు

సంగం- బొల్లెపల్లి మధ్య రాకపోకలు నిలిపివేత

వలిగొండ: యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని భీమలింగం వద్ద మూసీనదీ ఉధృతంగా ప్రవహిస్తోంది. సంగెం-బొల్లెపల్లి, గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేశారు. ప్రొద్దటూరు, వర్కట్‌పల్లి, వేములకొండ, లక్ష్మాపురం, లోలెవల్ బ్రిడ్జిపై నుంచి మూసీ నదీ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలను అధికారులు నిలిపి వేశారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

రాకపోకలకు అంతరాయం

రామన్నపేట: యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల లక్ష్మాపురం గ్రామం సమీపంలో మూసీపై ఉన్న వంతెన మీదుగా రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తోంది. దీంతో వంతెనకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. రామన్నపేట నుంచి వేములకొండ రాకపోకలు నిలిచిపోయాయి. ఆసిఫ్‌నహర్ కాల్వ పరిధిలోని ఎనిమిది గ్రామాల చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. మండల కేంద్రం నుంచి కొమ్మాయిగూడెం సిరిపురం గ్రామాలకు వెళ్లేదారిలో అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి కింద నీరు నిలవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

● భూదాన్‌పోచంపల్లి: యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని లోలెవల్ బ్రిడ్జిలవద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. జూలూరు-బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ బ్రిడ్జీపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెండు మండలాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భూదాన్‌పోచంపల్లి నుంచి బీబీనగర్ వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడంతో ఈ రహదారిపై రాకపోకలు లేకపోవడంతో బీబీనగర్, భువనగిరి వెళ్లాలంటే పెద్దరావులపల్లి, భట్టుగూడెం మీదుగా సుమారు 20కిలోమీటర్ల దూరభారం పెరిగింది. ఈ మార్గం గుండా రాకపోకలు నిలిపివేశారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది బారికేడ్లు ఏర్పాటు చేశారు.

రంగుమారుతోన్న పత్తి

మోత్కూరు: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పెద చెరువు నిండి అలుగు పోస్తోంది. మోత్కూరు బిక్కేరు వాగు, పొడిచేడు వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంట దెబ్బతిన్నది. పలుచోట్లు పత్తి నీట మునిగింది. ఇప్పటికే ఎర్రబారుతున్న పత్తి చేను ఈ వర్షాలకు పూర్తిగా ఎర్రబారుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో వర్షాలకు పత్తి తడిసి చెడిపోతోంది.



మోత్కూరులో వర్షాలకు జాలువారిన పత్తి చేను

మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా

(5వ పేజీ తరువాయి)

జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన ఇద్దరు అభ్యర్థులు గెలుపొందగా, ఒకరు కాంగ్రెస్ మద్దతు తెలిపిన అభ్యర్థి గెలుపొందారు.

మొత్తం 307 ఓట్లకు..

రెండు డైరెక్టర్(జనరల్) స్థానానికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 307ఓట్లు ఉండగా, ఒక ఓటును తిరస్కరించారు. ఈఓట్లలో 240 ఓట్లు సందిల భాస్కర్ గౌడ్‌కు రాగా, 154 ఓట్లు రచ్చ లక్ష్మీనరసింహారెడ్డికి, 152 ఓట్లు శీలం వెంకటనర్సింహారెడ్డికి, 16 ఓట్లు పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, 9 ఓట్లు కుంచాల ప్రవీణ్‌రెడ్డికి లభించాయి. సందిల భాస్కర్‌గౌడ్, రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి గెలుపొందారు. అదేవిధంగా ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 297 ఓట్లకు 11ఓట్లను తిరస్కరించారు. వీటిలో కర్నాటి జయశ్రీకి 176 ఓట్లు, గంట్ల రాధికకు 55ఓట్లు, మోతె పూలమ్మకు 3 ఓట్లు, సుదగాని విజయకు 63 ఓట్లు వచ్చాయి. కర్నాటి జయశ్రీ గెలుపొందారు. అయితే జనరల్ స్థానంలో గెలిచిన అభ్యర్థులు ఇద్దరు కూడా బీఆర్ఎస్‌కు చెందిన వారు కాగా, మహిళ స్థానంలో గెలుపొందిన డైరెక్టర్ కాంగ్రెస్ మద్దతు తెలిపిన వారు. క్యాంపు రాజకీయాలు నిర్వహించినప్పటికీ, ఓట్లు పొందడంలో కాంగ్రెస్ అంచనాలు తారుమారు అయ్యాయి. ఏకపక్షంగా మదర్‌డెయిరీ చరిత్రలోనే పోలైన ఓట్లలో 240 వరకు పొందిన డైరెక్టర్‌గా సందిల భాస్కర్‌గౌడ్ రికార్డు సృష్టించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ

యాదగిరిగుట్ట రూరల్, సెప్టెంబరు 27, (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట పట్టణంలో లాడ్జీల నిర్వాహకులు నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ బొడ్డుపల్లి భాస్కర్ హెచ్చరించారు. శనివారం యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో లాడ్జీ నిర్వాహకులు, యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా నిర్వాహకులు మైనర్ బాలికలకు గదులను అద్దెకు ఇవ్వవద్దని, గదులను అద్దెకు ఇచ్చే ముందు తప్పకుండా వారినుంచి ఏదైనా గుర్తింపు కార్డు తీసుకోవాలని, లాడ్జీల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

యాదగిరి క్షేత్రానికి ఎక్సలెన్స్ అవార్డు



సీఎం రేవంత్‌రెడ్డినుంచి అవార్డు అందుకుంటున్న ఇన్‌చార్జి ఈవో రవినాయక్

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట దేవస్థానానికి మరో అరుదైన కీర్తి దక్కింది. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవంలో భాగంగా తెలంగాణ టూరిజమ్ ఎక్సలెన్స్ అవార్డుకు తొలి పుణ్యక్షేత్రంగా ఎంపిక కాగా శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇన్ చార్జీ ఈవో రవికుమార్ అవార్డును అందుకున్నారు. హైదారాబాద్‌లోని సంప్రదాయవేదిక శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు గజ్వేల్లి రఘు, జూశెట్టి కృష్ణ, ఉన్నారు. అవార్డుకు క్షేత్రం ఎంపిక చేసినందుకు టూరిజం శాఖకు ఈవో ధన్యవాదములు తెలిపారు. యాదగిరిగుట్ట దివ్య క్షేత్రానికి అవార్డు దక్కడం శుభ పరిణామమని ఈవో ఆనందం వ్యక్తం చేశారు.

లండన్‌లో స్వామి కల్యాణం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారికి విదేశంలో కల్యాణోత్సవం వైభంగా జరిగింది. లండన్ నగరంలో మిల్టన్ కేన్స్ ప్రాంతంలో జరిగిన స్వామివారి కళ్యాణంలో నగర ప్రముఖులు మేయర్ జేమ్స్, ల్యాంకు హిస్టరీ, కౌన్సిలర్ పిందర్, చౌహాన్‌తో పాటు భక్తులు కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

కాగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శివాలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో శనివారం ఆరవ రోజు శ్రీ పర్వతవర్ధిని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు జరిగాయి.

మఠంపల్లి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీ నృసింహుని క్షేత్రంలో శ్రీరాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుని నిత్యాకల్యాణం వేదపండితులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్ పాల్గొన్నారు.



లండన్‌లో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

హోటల్ వివేరాకు ఉత్తమ వే సైడ్ అమినిటీస్ అవార్డు



అవార్డు అందజేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

భువనగిరి టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): భువనగిరి వివేరా హోటల్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ వే సైడ్ అమినిటీస్ అవార్డు లభించింది. పర్యాటకులకు అందిస్తున్న ఆధునిక సదుపాయాలకుగాను శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్ - 2025 కార్యక్రమంలో హోటల్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, ఎండి సద్ది రాఘవేందర్‌రెడ్డికి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అవార్డు అందజేశారు. రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాల కల్పనలో వివేరా హోటల్ మెరుగైన సేవలు అందిస్తున్నదని అధికారులు కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు లభించిన వివేరా యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

ఖిల్లాపై ప్రమాదనివారణ పనులు

భువనగిరి టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): చారిత్రక భువనగిరి ఖిల్లాపై విద్యుత్ ప్రమాదాల నివారణ పనులను ఎట్టకేలకు అధికారులు చేపట్టారు. ఖిల్లాపై విరిగిన విద్యుత్ స్తంభం తెగిపడిన విద్యుత్ తీగలతో పర్యాటకులకు పొంచి ఉన్న ప్రమాదంపై ఈ నెల 23న ‘ఆంధ్రజ్యోతి’ మినీలో వచ్చిన కథనానికి పర్యాటక, పోలీస్, విద్యుత్ శాఖలు స్పందించాయి. ఈ మేరకు ఆ శాఖల అధికారులు సమన్వయంతో శనివారం మరమ్మతు పనులు చేపట్టారు. వారం రోజుల పాటు పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అప్పటి వరకు తెగిపడిన తీగల వైపు పర్యాటకులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.



భువనగిరి ఖిల్లాపైకి కేబుల్ తీసుకెళ్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పరిశోధనలకు పట్టం

● కేఎన్ఎం డిగ్రీ కళాశాల చరిత్రలో కలికితురాయి
● అర్థశాస్త్ర విభాగానికి అరుదైన గౌరవం
● జాతీయ సెమినార్‌తో విద్యాలయానికి గుర్తింపు

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అరుదైన గౌరవం దక్కింది. కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన పుస్తకాన్ని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ డాక్టర్ ఇటికాల పురుషోత్తం ఆవిష్కరించారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సెంటర్ ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగంలో కళాశాలలో నిర్వహించిన సెమినార్ విద్యాలయానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చింది.

-మిర్యాలగూడ టౌన్, ఆంధ్రజ్యోతి

విద్యాలయ అర్థశాస్త్ర విభాగం ‘గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ ప్రాస్పెక్ట్ అండ్ చాలెంజెస్’ అనే అంశంపై మార్చి 17, 18వ తేదీల్లో పట్టణంలో నిర్వహించిన సెమినార్‌కు దేశ నలుమూలలకు చెందిన వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలు, మేధావులు, పీహెచ్‌డీ స్టూడెంట్స్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందించే పలు పరిశోధనాత్మక అంశాలతో కూడిన ప్రెజెంటేషన్లు సెమినార్‌లో సమర్పించారు. కళాశాల అర్థశాస్త్ర విభాగం పంపిన ప్రాజెక్టును మెచ్చిన ఐసీఎస్ఎస్ఆర్‌సీ జాతీయస్థాయి సదస్సు నిర్వహించేందుకు కేఎన్ఎం ప్రభుత్వ కళాశాలను ఎంపిక చేసింది. రెండు రోజుల పాటు జరిగిన సెమినార్‌లో ఆర్థిక అంశాలతో పాటు దేశాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వక్తలు సందేశమిచ్చారు. సెమినార్‌కు కళాశాల అధ్యాపకులు కన్వీనర్ డాక్టర్ నరేష్ గుమ్మడి అధ్యక్షత వహించారు.

అత్యుత్తమ అంశాలతో కూడిన పుస్తకం

జాతీయ సెమినార్‌కు దేశ నలుమూలలకు చెందిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ పలు అంశాలపై 110 పరిశోధన వ్యాసాలు సమర్పించారు. వాటిలో అత్యుత్తమమైన 40 అంశాలకు పుస్తకంలో చోటివ్వడంతో పాటు అనుభవజ్ఞుల పాఠాలు, ఆర్థిక పరమైన అంశాలను పొందుపరుస్తూ పుస్తకం ముద్రించారు. గ్రోత్ అండ్ పొటెన్షియాలిటీ, ఐటీ, ఏఐ, రూరల్ డెవలప్‌మెంట్, చాలెంజెస్ ఆఫ్ అగ్రికల్చర్, ఎక్స్‌పోర్ట్ పెర్మాఫర్మెన్సెస్, ఇరిగేషన్, వాటర్ రీసోర్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్, ఇన్సూరెన్స్, ఎకానమీ, క్లైమాట్ రిసీలియన్స్, మార్కెటింగ్ తదితర 40అంశాలకు చెందిన పరిశోధనలకు పుస్తకంలో చోటు దక్కింది.

అందరి సహకారంతోనే..



అందరి సహకారంతోనే కళాశాల జాతీయ స్థాయి సదస్సుకు ఎంపికయింది. సెమినార్ సక్సెస్ కావడం, ప్రతిష్ఠాత్మకమైన 40 అంశాలతో పుస్తకాన్ని రూపొందించడం చరిత్రలో నిలిచిపోయే విషయం. ఆర్థిక ప్రగతికి మూలమైన అర్థశాస్త్రానికి సంబంధించిన అంశాలతో పాటు ఐటీ, ఐ-పాస్, ఫైనాన్షియల్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చర్, ఐటీ, ఏఐ, జీఎస్‌డీపీ, ట్రాన్స్‌పోర్ట్ తదితర అంశాలతో కూడిన అంశాలను పుస్తకంలో పొందుపరిచాం.

-డాక్టర్ నరేష్ గుమ్మడి, పుస్తక రచయిత, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎకనామిక్స్, (కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడ)

కళాశాల భవిష్యత్‌కు భరోసానిచ్చేలా..

జాతీయ స్థాయి సెమినార్, పుస్తకావిష్కరణ అంశాలు కళాశాల భవిష్యత్‌కు భరోసా కల్పిస్తాయంటున్నారు విద్యావేత్తలు. విద్యాసేవలతో పాటు రీసెర్చ్, ప్రాక్టికల్స్ తదితర అంశాలలో ప్రతిభ కనబరిచే కళాశాలలకు న్యాక్ గుర్తింపు లభిస్తుంది. ఆయా అంశాల్లో ముందుంటే అభివృద్ధి పరమైన అంశాలు కలిసొస్తాయని, అదనపు నిధులు మంజూరయ్యే అవకాశముందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ చేతులమీదుగా...

కళాశాల ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ముద్రించిన పుస్తకాన్ని ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ డాక్టర్ ఇటికాల పురుషోత్తం ఆవిష్కరించారు. ‘గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ ప్రాస్పెక్ట్ అండ్ చాలెంజెస్’ అనే అంశంపై ప్రొఫెసర్ ఎస్.ఇంద్రకాంత్(ఆర్బీఐ చైర్ ప్రొఫెసర్(మాజీ), కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ గుమ్మడి రచించిన పుస్తకాన్ని రాజధానిలోని తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యావేత్తలు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

కేఎన్ఎం కళాశాల సేవలు ఆదర్శనీయం

విద్య, పరిశోధన అంశాల్లో కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ డాక్టర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ‘గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ ప్రాస్పెక్ట్ అండ్ చాలెంజెస్’ అనే అంశంపైరూపొందించిన పుస్తకాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సెంటర్ మెప్పు పొంది, అర్థశాస్త్ర విభాగంలో జాతీయస్థాయి సదస్సు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కళాశాలలు పరిశోధనాలయాలు కావాలని, ఆయా కళాశాలలు విద్యార్థులను కాకుండా మేధావులను ఉత్పత్తి చేయాలని ఆకాంక్షించారు. పుస్తక రచనలో భాగస్వామి అయిన ఆర్బీఐ మాజీ చైర్ ప్రొఫెసర్, ఓయూ ఎకనామిక్స్ హెడ్ (రిటైర్డ్), ప్రస్తుత విజిటింగ్ లెక్చరర్ డాక్టర్ సులిబావి ఇంద్రకాంత్ మాట్లాడుతూ యంగ్ స్కాలర్స్‌కు ఎంతో ఉపయోకరంగా ఉండే అంశాలను పుస్తకంలో పొందుపరచామన్నారు. ఎకనామిక్స్ హెడ్‌గా ఓయూలో ఏడెనిమిది పీహెచ్‌డీ, ఎంఫిల్ బ్యాచ్‌లకు మార్గదర్శనం చేసిన అనుభవాన్ని రంగరించినట్లు తెలిపారు. పుస్తక రచయిత, కళాశాల ఎకనామిక్స్ అసిస్టెం ట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ గుమ్మడి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహి ంచిన నేషనల్ సెమినార్‌కు దేశ నలుమూలలకు చెందిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ పలు అంశాలపై 110 పరిశోధన వ్యాసాలు సమర్పించార న్నారు. వాటిలో అత్యుత్తమమైన నలభై అంశాలను చేర్చి పుస్తకం రూపొందించినట్లు తెలిపారు. కాగా ఉన్నత విద్యామండలి చైర్మన్ జీ. బాల కిష్టారెడ్డి పుస్తక రచయితలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఎం రాములు, తెలంగాణ హయర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ పురుషోత్తం తదితరులు

చేనేత సంఘం అభివృద్ధికి కృషి

నకిరేకల్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం పర్సనల్ ఇన్‌చార్జి చిలుకూరి లక్ష్మీనర్సయ్య అన్నారు. పట్టణంలోని సంఘం భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం సభ్యులు 863మందికి త్వరలో రూ.5వేల చొప్పున అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాపోలు నర్సింహ, అప్పం రామేశ్వరి, రావిరాల మల్లయ్య, జనార్ధన్, యల్లయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కట్టంగూరు, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే ప్రతీ ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సీడీపీవో అస్రాఅంజుమ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్ల వైద్య నిపుణులు జాన్సీరాణి, వైద్యాధికారి వెంకటేష్, సూపర్‌వైజర్ బూరుగు శారదారాణి పాల్గొన్నారు.

బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

- పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ
- ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి


బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించి, భారతరత్న ఇచ్చి గౌరవించాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ డిమాండ్ చేశారు. బాపూజీ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న బాపూజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం ఇద్దరు మంత్రి పదవులను త్యాగం చేశారని, వారిలో ఒకరు కొండా లక్ష్మణ్ బాపూజీ, మరొకరు మంత్రి వెంకట్‌రెడ్డి అని గుర్తుచేశారు. లక్ష్మణ్ బాపూజీ పద్మశాలీ, బీసీల సమాజానికి సేవ చేసిన పోరాడిన యోధుడని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కర్నాటి యాదగిరి, పున్న రవీందర్, రాపోలు సతీష్, శరభయ్య, మిర్యాల వెంకటేశం, మంగమ్మ, వెంకటమ్మ, చంద్రకళ, మురళి, పున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చీర పంకజ్ యాదవ్, అభిమన్యు శ్రీనివాస్, భువనగిరి దేవేందర్, రామ్మోహన్, గణేష్, గంజి రాజేందర్, పెరిక కరుణ్, జయరాజు, వెంకట్‌రెడ్డి, వెంకన్న, అశోక్, రమేష్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

● స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమనేత కొండాలక్ష్మణ్ బాపూజీ అని అడిషనల్ ఎస్పీ రమేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ మల్లారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ సంతోష్, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

● బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ ఎనలేని సేవలందించారని బీజేపీ రాష్ట్ర నాయకుడు బండారు ప్రసాద్ అన్నారు. లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుర్రం ధనలక్ష్మి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాలలో భక్తమార్కండేయ పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, గోవర్ధన్, సత్తయ్య పాల్గొన్నారు.

● రామగిరి: కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని నల్లగొండ మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి ఎంపీడీవో కార్యక్రమంలో ఎంపీడీవో ఉమేశ్‌చారి, ఎంపీవో సుధాకర్, పద్మశాలీ యువజన సంఘం మండల అధ్యక్షుడు చెరుపల్లి రఘుపతి, పెండెం వెంకటేశం నివాళులర్పించారు. అమ్మనబోలులో పోచం వెంకటేశ్వర్లు, రాపోలు సంతోష్, బద్దం రాంరెడ్డి, సైదులు, గాయత్రి, సత్తయ్యగౌడ్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాల రూరల్: చిట్యాల మండలం పెద్దకాపర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, మర్రి జలందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకన్న, నాయకులు నీలకంఠం లింగస్వామి, గౌతంరెడ్డి, చిన్నస్వామి, నర్సింహ, రవీందర్‌రెడ్డి, జానయ్య, తిమ్మయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బండారు ప్రసాద్


పూలమాలలు వేస్తున్న మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

రిజర్వేషన్లు ఖరారు

(5వ పేజీ తరువాయి)

మహిళకు 3, ఎస్సీ (జనరల్) 3 సీట్లు, బీసీ మహిళలకు 7, బీసీ (జనరల్)కు 7 సీట్లు కేటాయించగా, జనరల్ మహిళా కోటాలో నాలుగు సీట్లు, జనరల్ కోటాలో నాలుగు సీట్లు కేటాయించారు. 33 ఎంపీపీ పదవులకు 16 మహిళలకు రిజర్వ్ చేశారు. ఎస్టీ మహిళకు 2, ఎస్టీ (జనరల్)కు 3, బీసీ మహిళకు 7, బీసీ (జనరల్) 7, ఎస్సీ మహిళకు 3, ఎస్సీ (జనరల్) 3, జనరల్ మహిళా కేటగిరీలో 4, జనరల్ కింద 4 ఎంపీపీ స్థానాలు కేటాయించారు.

చండూరు డాన్‌బోస్కోలో బతుకమ్మ సంబురాలు

చండూరు, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డాన్ బోస్కో కళాశాలలో శనివారం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడారు. బతుకమ్మ చుట్టూ విద్యార్థులు తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడిపాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'స్థానిక' సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఇవే

శాలిగౌరారం, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. శాలిగౌరారం ఎంపీపీ బీసీ జనరల్, జడ్పీటీసీ బీసీ జనరల్ రిజర్వు అయ్యాయి. ఎంపీటీసీల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. మాదారం ఎస్సీ మహిళ, ఇటుకలపహాడ్ ఎస్సీ జనరల్, పెర్కకొండారం ఎస్సీ జనరల్, మనిమిద్దె బీసీ జనరల్, బైరవోని బండ బీసీ మహిళ, చిత్తలూరు బీసీ మహిళ, ఆకారం, వల్లాల బీసీ జనరల్, ఉట్కూర్ బీసీ మహిళ, గురజాల జనరల్, శాలిలింగోటం జనరల్ మహిళ, శాలిగౌరారం జనరల్, అడ్లూర్ జనరల్ మహిళ, 24 గ్రామపంచాయతీల సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి. అంబారిపేట, బైరోనిబండ, మనిమిద్దె ఎస్సీ జనరల్, గురజాల, ఇటుకులపహాడ్, మాదారం ఎస్సీ మహిళ, ఆకారం, రామాంజపురం, శాలిగౌరారం, ఉట్కూర్, వల్లాల బీసీ మహిళ, చిత్తలూరు, కొత్తపల్లి, శాలిలింగోటం, వంగమర్తి బీసీ జనరల్, అడ్లూర్, పెర్కకొండారం, ఉప్పలంచ, రామగిరి జనరల్ మహిళ, బండమీదిగూడెం, జాలోనిగూడెం, తిరుమలరాయిని గూడెం, తుడిమిడి జనరల్ ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

● మునుగోడు: మునుగోడు మండల పరిధిలో 13 ఎంపీటీసీ స్థానాలు, 28 గ్రామపంచాయతీలు, 244 వార్డులు ఉన్నాయి. ఈ మేరకు వచ్చిన అనధికార సమాచారం ప్రకారం రిజర్వేషన్ల వివరాలు.. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు ఎస్సీ జనరల్ రిజర్వ్ అయ్యాయి. మండలంలో 13 ఎంపీటీసీ స్థానాల్లో రిజర్వేషన్ల ప్రకారం.. జనరల్ స్థానాలు మునుగోడు-1, పలివెల, గూడాపూర్, చొల్లేడు, బీసీ జనరల్ మునుగోడు-2, చీకటిమామిడి, పులిపల్పుల, బీసీ మహిళ మునుగోడు- 3, చల్మెడ, కిష్టాపురం, ఎస్సీ జనరల్ ఊకొండి, కొరటికల్, ఎస్సీ మహిళ కొంపల్లి చొప్పున మొత్తం 13 స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

మండల పరిధిలో 28గ్రామాల రిజర్వేషన్ల వివరాలు... జనరల్ స్థానాలు కోతులారం, గంగోరిగూడెం, చొల్లేడు, సోలిపురం, గూడాపూర్, జనరల్ మహిళ జక్కలివారిగూడెం, ఎల్లగూడెం, రావిగూడెం, గుండ్లోరిగూడెం, కల్వలపల్లి, బీసీ జనరల్ దుబ్బకాల్వ, రత్తిపల్లి, చల్మెడ, ఇప్పర్తి, కిష్టాపురం, సింగారం, బీసీ మహిళ బీరెల్లిగూడెం, కాశవారిగూడెం, ఊకొండి, పలివెల, మునుగోడు, పులిపల్పుల, ఎస్సీ జనరల్‌కు జమస్థాన్‌పల్లి, చీకటిమామిడి, కచలాపురం, ఎస్సీ మహిళ కొరటికల్, కల్వకుంట్ల, కొంపల్లి కేటాయించారు. ఆయాగ్రామాల్లో మొత్తం 244 వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో గల 262 వార్డు స్థానాలకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. మొత్తం 262కు గాను 131 స్థానాలు మహిళలకు కేటాయించారు. వీటిలో ఎస్సీలకు 63వార్డులు (వీటిలో 30 వార్డులు మహిళలకు), బీసీలకు 109 వార్డులు (వీటిలో 54 వార్డులు మహిళలకు), మిగతా 90 వార్డులు అన్‌రిజర్వ్‌డ్‌గా గుర్తించారు. వీటిలో 47 వార్డులను మహిళలకు కేటాయించారు. కాగా చిన్ననారాయణపురం, దాసరిగూడెం, కొండపాకగూడెం గ్రామ పంచాయతీల్లో ఎస్సీలకు వార్డులు లేకపోగా మండలంలో ఎస్టీ వార్డులు ఒక్కటి కూడా రిజర్వ్ కాలేదు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కత్తురోజు ఉమేష్‌చారి, ఎంపీవో సుధాకర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమీషన్లు ఇప్పించాలి


మంత్రికి సమస్యలను వివరిస్తున్న రేషన్ డీలర్లు

రామగిరి, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లకు ఆరు నెలలుగా రావాల్సిన కమీషన్లను ఇప్పించాల్సిందిగా రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు కోరారు. నల్లగొండ పట్టణానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డికి రేషన్‌డీలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరు నెలలుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే కమీషన్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రేషన్‌డీలర్ల సంఘం నాయకులు వైద్యుల సత్యనారాయణ, పగిళ్ల వెంకటేశ్వర్లు, ఉపేందర్, శ్రీనివాస్, భిక్షం, సింహాద్రి, సత్యనారాయణ, చిలకల జనార్ధన్, బొల్లా వేణుగోపాల్‌రావు, సముద్రాల యాదయ్య గౌడ్, సలీం, మసుద్ కలీం, నదీం తదితరులు పాల్గొన్నారు.

మదర్ డెయిరీ డైరెక్టర్‌గా జయశ్రీ


కర్నాటి జయశ్రీ

చిట్యాల, చిట్యాలరూరల్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం డైరెక్టర్‌గా చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ ఎన్నికయ్యారు. నార్మల్ డైరెక్టర్ పదవి కోసం శనివారం నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున జయశ్రీ పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరించి నార్మల్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మదర్ డెయిరీ డైరెక్టర్‌గా ఎన్నికైన జయశ్రీని పలువురు అభినందించారు.

అంకితభావంతో పనిచేస్తే నిజమైన గుర్తింపు

నల్లగొండరూరల్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత కడారి మల్లేష్‌యాదవ్‌కు శనివారం జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జాతి నిర్మాణంలో భాగస్వాములైన అధ్యాపక, ఉపాధ్యాయులు తమ వృత్తి ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విద్యార్థుల్లోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే నాణ్యమైన మానవ వనరులను అందించడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తరాల పరమేష్ యాదవ్, డాక్టర్ బెల్లి యాదయ్య యాదవ్, లింగయ్య యాదవ్, సైదులు, మల్లయ్య, చందువంశీయాదవ్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో రిజర్వేషన్ కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీతారాములు

కట్టంగూరు, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల్లో కల్లుగీత సొసైటీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు అన్నారు. శనివారం కట్టంగూరులో నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం 4వ జిల్లా మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో కల్లుగీత సొసైటీలకు 25శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియో వెంటనే విడుదల చేయడంతో పాటు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. 50సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పింఛన్, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు. తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇచ్చి, 560జీవో అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ వెంకన్న, కొప్పుల అంజయ్య, గుడగుండ్ల బుచ్చిరాములు, దండెంపల్లి శ్రీను, మాద శ్రీను, పొడిచేటి వీరయ్య, గుండాల నగేష్, కొప్పుల రాములు, సత్తయ్య, పనవ యాదయ్య, వెంకన్న, అచ్చాలు, అంజయ్య, పొలగాని వెంకన్న, రాజయ్య పాల్గొన్నారు.

బాపూజీ విగ్రహాన్ని శుద్ధిచేసిన బీజేపీ నేతలు

నల్లగొండ, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా చేపడుతున్న సేవ పక్షంలో భాగంగా శనివారం బీజేపీ 2వ పట్టణశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం తుది శ్వాస వరకు పరితపించిన మహనీయుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, కర్నాటి యాదగిరి, వెంకటేశ్వర్లు, మోహన్‌రెడ్డి, పాపిరెడ్డి, నరేందర్‌రెడ్డి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్‌యాదవ్, నాయకులు నడింపల్లి శ్రవణ్‌కుమార్, మునుకుంట్ల గణేష్, శంకర్, భాస్కర్‌రావు, నాగరాజు, రమేష్, శివ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూరు, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా జీఈటీ సభ్యుడు ఎర్ర శంభు లింగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూరు కింగ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైద్యులు 150మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి క్లబ్ సభ్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కుశేఖర్, ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి సాగర్, క్లబ్ సభ్యులు తవిడబోయే నరసింహ, మద్ది ఉపేందర్‌రెడ్డి, ఆర్ఎంపీ వైద్యులు సాంబయ్య, భవానీప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మునుగోడు రూరల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊకొండి గ్రామంలో వివిధ కారణాలతో చనిపోయిన వారి కుటుంబాల వారికి గ్రామ మాజీ ఎంపీటీసీ పొలగోని విజయలక్ష్మి సైదులుగౌడ్ ఆర్థికసాయం చేశారు. గ్రామానికి చెందిన కోణం జగాలు, పోగుల సుభాష్, మేడి యాదగిరి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబసభ్యులను శనివారం ఆయన పరామర్శించి రూ.5వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రమాద వెంకన్న, జాల లింగయ్య, మేడి చంద్రస్వామి, దొడ్డి రవి, గంధం లింగస్వామి, చందపాక వెంకులు, బోయిపల్లి దశరథ, మేడి అశోక్, జాల సురేష్, చందపాక రామకృష్ణ, దొడ్డి నాగరాజు, చందపాక శ్రీను, గురిజాల శ్రవణ్, పోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ఇటీవల మృతి చెందిన తమ క్లాస్‌మేట్ కుటుంబానికి విద్యార్థులు అండగా నిలిచారు. మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మంద స్వామి కొన్ని రోజుల క్రితం మరణించాడు. దీంతో అమ్మనబోలు జడ్పీహెచ్ఎస్‌కు 2002-03 విద్యాసంవత్సరానికి చెందిన అతని క్లాస్‌మేట్లు సేకరించిన మొత్తం రూ.30 వేలను శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాటం కొండల్, షేక్ ఖాసీం, ఇటుకల బాల సరస్వతి, దుప్పెల్లి శ్రీనివాస్, మిర్యాల రాము పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు


కేతేపల్లి: కొత్తపేటలో దుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న స్థానికులు

కేతేపల్లి, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మండలంలోని కొర్లపహాడ్, గుడివాడ, కేతేపల్లి, భీమారం గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆరోరోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా లలితా సహస్రనామాల పారాయణం, వివిధ రకాల పూలు, కుంకుమలతో అమ్మవారికి పూజలు చేశారు. ఆయా దేవీమండపాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు భక్తుల కు తీర్థప్రసాదాలను అందజేశారు.

● రామగిరి: నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ మాల్ బౌలి శివాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి గురుస్వాములు హరి భవాని, దాసోజు వాసుభవాని ఆధ్వర్యంలో ఘనంగా అభిషేక పూజలు నిర్వహించారు. భజన బృందం ఆలపించిన అమ్మవారి భక్తీ గీతాలతో భక్తు లు పరవశించిపోయారు. దీంతో శివాలయం ప్రాంగణమం తా అమ్మవారి భజన పాటలతో మార్మోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వ ర్ణకార సంఘ పట్టణ అధ్యక్షుడు చొల్లేటి హరిప్రసాద్, ప్ర ధాన కార్యదర్శి తాడురి చలమయ్య, నాయకులు రాగిఫణి విష్ణుమూర్తి, భాస్కర్, సుభాష్, సభ్యులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లిలోని వాసవీభవన్‌లో వాసవీమాతకు పం చామృతాభిషేకాలను నిర్వహించారు. దాతల సహకా రంతో అన్నప్రసాద వితరణ చేశారు. పట్టణంలోని మిగతా మంటపాల వద్ద కూడా దేవీ శరన్నవరాత్రి పూజలు ఘనం గా జరుగుతున్నాయి.

● కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకాఎల్లమ్మ ఆలయంలో అమ్మవారు లలిత త్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భ క్తులు అమ్మవారి ని దర్శించుకున్నా రు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆ లయ కమిటీ చైర్మన్ చీదేటి వెం కట్ రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి పర్యవేక్షణలో సి బ్బంది ఏర్పాట్లు చేశారు.


నల్లగొండ: దుర్గామాతకు అభిషేకం చేస్తున్న భక్తులు

ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 29.0
కనిష్ఠం 23.0

ANDHRAJYOTHY

నల్లగొండ

5

ఆదివారం 28 సెప్టెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.30 (305.6838)	4,19,598	4,19,598
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.10 (3.96)	44,922.31	41,448.29
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	168.568 (36.3663)	3,58,155	4,51,981

చికెన్ ధరలు — లైవ్ : రూ.135 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240

మూసీ ఉగ్రరూపం



కేతేపల్లి ప్రాజెక్ట్ నుంచి మూసీ పరవళ్లు

7

ఎగువన కురుస్తున్న వర్షాలతో మూసీ మహోగ్రరూపం దాల్చుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో వరద నీరు వచ్చి చేరుతోంది. కేతేపల్లి మండలం కాసనగోడు శివారు నుంచి భీమారం వరకుగల మూసీ ఉధృతంగా ప్రవహించింది. మూసీ నది వరద పొంగి పొర్లుతుండడంతో అధికారులు నదీ పరివాహక గ్రామాల్లో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. రెండు రోజుల పాటు నది పరిసరాల్లోకి పశువులు, జీవాలు రావద్దంటూ హెచ్చరిక జారీ చేశారు.

- ఆంధ్రజ్యోతి-కేతేపల్లి

జాతీయ రహదారిపై రద్దీ



చౌటుప్పల్ పట్టణంలో వాహనాల రద్దీ

6

చౌటుప్పల్ పట్టణంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం పండుగ సెలవుల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నగరం నుంచి తెలంగాణ జిల్లాల్లోని ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలతో పాటు ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోని సొంతూళ్లకు వెళ్లే ప్రజలు బయలు దేరడంతో జాతీయ రహదారిపై వాహనాలు బారులుతీరాయి. ఆర్టీసీబస్‌లలో ఉచిత ప్రయాణం ఉండడంతో బస్‌స్టేషన్లలో మహిళలు అధికసంఖ్యలో కనిపించారు.

- (ఆంధ్రజ్యోతి- చౌటుప్పల్ టౌన్, చౌటుప్పల్ రూరల్)



పంచాయతీరాజ్ శాఖ అధికారులు శనివారం రిజర్వేషన్లు ఖరారు చేశారు. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.9కి అనుగుణంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ, ఎస్సీ వర్గాలకు 18శాతం, ఎస్టీలకు 9శాతం చొప్పున స్థానాలు కేటాయించారు. జడ్పీచైర్మన్ పదవులు మొదలుకొని, వార్డు సభ్యుల స్థానాలవరకు ఇదే ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

రిజర్వేషన్లు ఖరారు

- వార్డుమెంబర్ మొదలుకొని జడ్పీ చైర్‌పర్సన్ వరకు కేటాయింపులు పూర్తి
- ఏక్షణమైనా ఎన్నికల షెడ్యూల్
- నల్లగొండ జడ్పీ చైర్‌పర్సన్ ఎస్టీ మహిళకు

బీసీ రిజర్వేషన్ల జీవో కొట్టివేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రకటనలో శని రాత్రివరకు జాప్యం జరిగింది. ఈ కేసు విచారణను హైకోర్టు 8వ తేదీకి వాయిదా వేసిన తర్వాత, రాత్రికి ప్రభుత్వం రిజర్వేషన్ల గెజిట్ ప్రకటించింది. రిజర్వేషన్ల వివరాలు అందుబాటులోకి రావడంతో ఆశావాహు ల్లో కొందరిలో ఉత్సాహం నెలకొనగా, కొందరిలో అసంతృప్తి కనిపించింది. రాష్ట్రంలోనే అతిపెద్దదైన నల్లగొండ జడ్పీ చైర్‌పర్సన్ స్థానం ఎస్టీ మహిళకు దక్కింది. సూర్యాపేట బీసీ జనరల్, యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు కేటాయించారు. కీలకమైన రిజర్వేషన్ల వివరాలు అందుబాటులోకి రావడంతో ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వచ్చే అవకాశముందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి.

వార్డు మెంబర్ మొదలుకొని..

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను శనివారం ఖరారుచేశారు. బీసీలకు 42 శాతం, ఎస్టీలకు 9, ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్లతో స్థానాలను శనివారం ఖరారుచేశారు. మొత్తం స్థానాల్లో 50 శాతం మహిళలకు కేటాయించారు. 2018 రిజర్వేషన్ల విధానం ప్రకారం రొటేషన్ పద్ధతి అవలంభించి తాజా రిజర్వేషన్లు ఖరారుచేశారు. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా, బీసీలకు 2024 కులగణన ఆధారంగా రిజర్వేషన్లు వర్తింపజేశారు. రాష్ట్రంలోనే అతిపెద్దదైన నల్లగొండ జడ్పీ చైర్‌పర్సన్ స్థానాన్ని ఈ దఫా ఎస్టీ మహిళకు కేటాయించారు. అదేవిధంగా మొత్తం 33 జడ్పీటీసీ స్థానాలకు 16 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేశారు. ఎస్టీ మహిళలకు 2, ఎస్టీ(జనరల్)కు 3 సీట్లు, ఎస్సీ

- మిగతా 8వ పేజీలో...

మండలం	జడ్పీటీసీ రిజర్వేషన్	ఎంపీపీ రిజర్వేషన్
అడవిదేవులపల్లి	జనరల్ మహిళ	జనరల్ మహిళ
అనుముల	బీసీ మహిళ	బీసీ మహిళ
చందంపేట	జనరల్	జనరల్
చండూరు	జనరల్ మహిళ	జనరల్
చింతపల్లి	బీసీ	బీసీ
చిట్యాల	జనరల్	జనరల్
దామరచర్ల	జనరల్	జనరల్
దేవరకొండ	ఎస్టీ	ఎస్టీ మహిళ
గట్టుప్పల్	బీసీ	బీసీ మహిళ
గుడిపల్లి	బీసీ మహిళ	బీసీ మహిళ
గుండ్లపల్లి	ఎస్టీ మహిళ	ఎస్టీ
గుర్రంపోడు	బీసీ	బీసీ మహిళ
కనగల్	జనరల్ మహిళ	జనరల్ మహిళ
కట్టంగూరు	ఎస్సీ మహిళ	ఎస్సీ మహిళ
కేతేపల్లి	బీసీ	బీసీ మహిళ
కొండమల్లేపల్లి	ఎస్టీ	ఎస్టీ
మాడుగులపల్లి	బీసీ (మహిళ)	బీసీ
మర్రిగూడ	బీసీ (మహిళ)	బీసీ (మహిళ)
మిర్యాలగూడ	బీసీ (మహిళ)	బీసీ
మునుగోడు	ఎస్సీ	ఎస్సీ
నకిరేకల్	ఎస్సీ	ఎస్సీ (మహిళ)
నల్లగొండ	బీసీ (మహిళ)	బీసీ(మహిళ)
నాంపల్లి	బీసీ (మహిళ)	బీసీ
నార్కట్‌పల్లి	ఎస్సీ (మహిళ)	ఎస్సీ
నేరేడుగొమ్ము	జనరల్ (మహిళ)	జనరల్ (మహిళ)
నిడమనూరు	ఎస్సీ	ఎస్సీ
పీఏపల్లి	ఎస్టీ	ఎస్టీ (మహిళ)
పెద్దవూర	ఎస్టీ (మహిళ)	ఎస్టీ
శాలిగౌరారం	బీసీ	బీసీ
తిప్పర్తి	ఎస్సీ (మహిళ)	ఎస్సీ (మహిళ)
తిరుమలగిరిసాగర్	జనరల్	జనరల్ (మహిళ)
త్రిపురారం	బీసీ	బీసీ
వేములపల్లి	బీసీ	బీసీ

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు



ఇనుపాముల నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి

కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూరు, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో చేపట్టే మొక్కల పెంపకం పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని డీఆర్డీవో వై.శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూరు మండలాలలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల వెంట నీడనిచ్చే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రామాల్లోని ప్రతీ మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలిగా ఉండేలా చూడాలని సూచించారు.స్త్రీనిధి రుణాల రికవరీ పెంచాలన్నారు. జల సంచయ్ జల భగీరథ కార్యక్రమంలో నల్లగొండ జిల్లాకు జాతీయ అవార్డు రావడంతో ఎంతో సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట కేతేలప్లి ఏపీవో సురేందర్, ఐకేపీ ఏపీఎం మల్లేష్, నకిరేకల్ ఏపీడీ లక్ష్మీ నర్సింహారావు, ఏపీవో రమణయ్య, ఈసీ స్వాతి, సీటీఏ రమణ, ఫీల్డ్అసిస్టెంట్ రమాదేవి, రాజేష్, కట్టంగూరు ఎంపీడీవో జ్ఞాన ప్రకాశ్‌రావు, ఏపీడీ నర్సింహారావు, డీపీఎం మోహన్‌రెడ్డి, ఎంఈవో అంజయ్య, ఎంపీవో స్వరూపరాణి, ఏపీవో రాంమోహన్, ఏపీఎం రాములు, టీఏలు, ఈసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్సతో ఆత్మసైర్థ్యం

డీవైఎస్‌వో అక్బర్ అలీ



తైక్వాండో జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో

నల్లగొండ స్పోర్ట్స్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మార్షల్ ఆర్ట్స్ క్రీడ ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని డీవైఎస్‌వో అక్బర్ అలీ అన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా తైక్వాండో అండర్- 14, 17 క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుంచే బాల, బాలికలకు ఆసక్తి ఉన్న క్రీడల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. నేటి సమాజంలో మార్షల్ క్రీడబాలికలకు ఎంతో అవసరమని, అనుకోకుండా ఎదురుఅయ్యే ఘటలను సమర్థంగా ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ దగ్గుపాటి విమల మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు క్రీడా పోటీలు నిర్వహించి జాతీయ స్థాయి ఎదిగేవిధంగా తయారు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడిజిల్లా నుంచి అండర్-14, 17 విభాగంలో 150 మంది బాల, బాలికలు హాజరై క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. కేటగిరీల వారీగా సాగిన పోటీల్లో బాల, బాలికలు గెలుపుకోసం తీవ్రంగా పోటీపడ్డారు. గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ యూనస్ కమాల్, భువనగిరి, సూర్యాపేట జిల్లాల అసోసియేషన్ కార్యదర్శులు దశరథ రెడ్డి, కిరణ్ కుమార్, పీడీలు శంభులింగం, నాగరాజు, విజయ్‌పాల్, గఫార్, వెంకట్, శైలజ, కోచ్‌లు సుధాకర్, ప్రణీత్, రమేష్, ఫణీంద్ర పాల్గొన్నారు.

మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్.. కాంగ్రెస్‌కు ఒక్కటే

యాదాద్రి, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మదర్ డెయిరీ డైరెక్టర్ల ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా కొనసాగింది. నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియల్ లిమిటెడ్ పాలకవర్గంలో మూడు డైరెక్టర్ స్థానాలకు పదవీకాలం ముగిసింది. శనివారం ఈ మూడు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం మూడు డైరెక్టర్ స్థానాలకు తొమ్మిది మంది బరిలో ఉన్నారు. వీరిలో రెండు జనరల్ డైరెక్టర్ స్థానాలకు ఐదుగురు, ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి నలుగురు బరిలో ఉన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు డైరెక్టర్(జనరల్), నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి ఎన్నికలు

- మిగతా 7వ పేజీలో...

పరిశోధనలకు పట్టం

- కేఎస్‌ఎం డిగ్రీ కళాశాల చరిత్రలో కలికితురాయి
- అర్థశాస్త్ర విభాగానికి అరుదైన గౌరవం



7

కేఎస్‌ఎం డిగ్రీ కళాశాల

పేదల సంక్షేమానికి పెద్దపీట

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

కనగల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలంలోని తేలకంటిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. లబ్ధిదారులతో గృహప్రవేశం చేయగా వారికి పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. తేలకంటిగూడెంలో 107 మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరురైనట్లు తెలిపారు. పండుగ వాతావరణంలో లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించి వారికి ఇళ్ల పట్టాలు అందజేసినట్లు తెలిపారు. తేలంకంటిగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. దర్వేశీపురం నుంచి తేలకంటిగూడెం స్టేజీ వరకు రూ.20 కోట్లతో బీటీ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తానన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్ఎల్‌బీసీని రెండేళ్లలో పూర్తి చేయిస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, డీటీ పార్వతమ్మ, ఎంపీవో వీరబాబు, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, ఆర్టీఏ సభ్యుడు రాజారెడ్డి, ఆత్మ చైర్మన్‌గోలి జగాల్‌రెడ్డి, బిక్షపాటి మోహన్‌రెడ్డి, కార్యదర్శి క్రాంతి పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి ప్రారంభం అనంతరం ఇంట్లో స్టౌ వెలిగిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి వెంకటరెడ్డి అన్నారెడ్డిగూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలు గుడిసెల్లో నివసించవద్దని ప్రభుత్వ నిర్ణయమని పేర్కొన్నారు. నల్లగొండ మండలంలో వంద కోట్ల రూపాయలతో డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు.

సాంకేతిక కోర్సుల శిక్షణతో ఉద్యోగ అవకాశాలు

వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని మంత్రి వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐటీఐ ప్రాంగణంలో సుమారు రూ. 42.5 కోట్లతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. టాటా సహకారం తో ఏటీసీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పట్టకుండా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా జల సంరక్షణలో జాతీయ అవార్డు సాధించడంపై ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠీని అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.

తెలంగాణ కోసం పోరాడిన గొప్ప వ్యక్తి లక్ష్మణ్‌బాపూజీ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన జిల్లా కేంద్రంలో ని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీని ఆదర్శనీయుడని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన పేరుపై ఆడిటోరియాన్ని కట్టిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఇన్‌చార్జి డీఆర్‌డీవో అశోకొరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు డు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జిల్లా ఉపాధి కల్పనాధికా రి పద్మ, ఏటీసీ ప్రిన్సిపాల్ నరసింహచారి, లైబ్రరీ చైర్మన్ అఫీజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ సంతోష్‌కుమార్, బీసీ సంక్షేమసంఘం ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.



లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి



లలితా త్రిపుర సుందరీదేవిగా..

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. కనగల్‌లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

విద్య, వైద్యానికి పెద్దపీట



8

హాలియాలో ఏటీసీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

సంస్కృతీ, సంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రాధాన్యం

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి

నల్లగొండ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చి క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆటా- పాటతో ఆనందంగా గడిపారు. మహిళలందరికీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు దుబ్బ రూప, గాజుల సుకన్య, కందిమల్ల నాగమణిరెడ్డి, జాను, సుజాత, నాంపల్లి భాగ్య, సదాలక్ష్మి, జానకి, జయమ్మ, లక్ష్మీబాయి, సజాత, సరస్వతి, రుద్రమ్మ, తులసి, నిర్మల, హైమావతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.



మంత్రి క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా సంఘం నాయకులు

ఆంధ్రజ్యోతి ***
మిర్యాలగూడ
నాగార్జునసాగర్, దేవరకొండ

పోషకాహారంపై అవగాహన

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి) పోషణ మాసంలో భాగంగా శనివారం అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిత మాట్లాడుతూ..గర్బిణీలు, బాలింతలు, పిల్లలు మహిళలకు పోషకాహారం ప్రాముఖ్యత గురిం చి అవగాహన కల్పించారు. సెక్టార్ పరిధిలోని టీచర్స్, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

బీసీ సంఘాల పోరాట ఫలితమే రిజర్వేషన్లు

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బీసీ సంఘాల పోరాట ఫలితంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల అమలు జరుగుతోందని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్లు పెంచిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు అసెంబ్లీలో సహకరించిన విధంగానే ఎన్నికలకు సహకరించాలన్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

నిడమనూరు, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నిడమనూరు మండలంలో మండలంలో 29 పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు, 256 వార్డులు ఉన్నాయి. జడ్పీటీసీ, ఎంపీపీ పదవులు ఎస్సీ జనరల్‌కు, మహిళలకు 50 శాతం పదవులు రిజర్వ్ చేశారు. మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు బీసీలకు ఆరు, ఎస్సీలకు మూడు, జనరల్‌కు నాలుగు స్థానాలు కేటాయించారు. అలాగే 29 పంచాయతీలకు బీసీలకు 12, ఎస్సీలకు ఆరు, ఎస్టీలకు ఒకటి, జనరల్‌కు 10 పంచాయతీలు కేటాయించారు.

ఎంపీటీసీలు

నిడమనూరు-1,2,బంకాపురం (బీసీ), రాజన్నగూడెం, తుమ్మడం వేంపాడ్ బీసీ (మహిళ), ముప్పారం, ఎర్రబెల్లి(ఎస్సీ) ముకుందాపురం ఎస్సీ (మహిళ), వల్లభాపురం,ఊట్కూరు(జనరల్), 12 నారమ్మగూడెం, మారుపాక జనరల్ (మహిళ)

గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్లు ఇలా..

గుంటిపల్లి, శాఖాపురం వల్లభాపురం, వేంపాడ్, ఎర్రబెల్లి (బీసీ), గుంటుక గూడెం, నిడమనూరు , పార్వతీపురం, తుమ్మడం, వెంగన్నగూడెం, వెనిగండ్ల, ఇండ్లకోటయ్యగూడెం బీసీ(మహిళ), ముప్పారం, మారుపాక, రాజన్నగూడెం(ఎస్సీ), బొక్కమంతలపహాడ్, సూరెపల్లి ,ఊటుకూరు ఎస్సీ (మహిళ), నారమ్మగూడెం, వెంకటాపురం , ఎర్రగూడెం, మార్లగడ్డక్యాంపు, నందికొండవారిగూడెం(జనరల్), బంకాపురం, బంటువారిగూడెం, సోమారిగూడెం, ముకుందాపురం, వడ్డెరగూడెం జనరల్ (మహిళ),రేగులగడ్డ (ఎస్టీ)

దామరచర్ల మండలంలో..

దామరచర్ల : మండలంలోని 35 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. బాలాజీనగర్‌తండా -బీసీ(మహిళ), బాండావత్‌తండా-బీసీ(జనరల్), బొత్తలపాలెం-బీసీ (జనరల్), దామరచర్ల- బీసీ (మహిళ), దిలావర్‌పూర్-బీసీ(జనరల్),గోన్యాతండా-బీసీ(మహిళ), జైత్రాతండా-బీసీ (జనరల్),కొండ్రపోల్-బీసీ (మహి ళ) , మాన్‌తండా-బీసీ (జనరల్), నూనావత్‌తండా-బీసీ (జనరల్), తూర్పుతండా- బీసీ (మహిళ), రాజగట్టు-ఎస్సీ (జనరల్), తాళ్లవీరప్పగూడెం-ఎస్సీ (మహి ళ), తెట్టెకుంట- ఎస్సీ(జనరల్), వాడపల్లి- ఎస్సీ (మహిళ), బెట్టెతండా- ఎస్టీ జనరల్, బొల్లిగుట్టతండా- ఎస్టీ (జనరల్), గణేష్‌పహాడ్- ఎస్టీ (జనరల్), కల్లెపల్లి- ఎస్టీ (మహిళ , కేశవాపురం- ఎస్టీ (జనరల్), కేజేఆర్ కాలనీ- ఎస్టీ (జనరల్), లావూరిబిక్యాతండా- ఎస్టీ (మహిళ), మంగల్‌దుబ్బతండా- ఎస్టీ (జనరల్), నర్సాపురం- ఎస్టీ (మహిళ), పుట్టలగడ్డతండా- ఎస్టీ (మహిళ), రాళ్లవాగుతండా- ఎస్టీ (మహిళ), శాంతినగర్- (ఎస్టీ) జనరల్, తిమ్మాపురం- ఎస్టీ (జనరల్), వీర్లపాలెం- ఎస్టీ (మహిళ), వాచ్యాతండా- ఎస్టీ (మహిళ), గాంధీనగర్-జనరల్ (మహిళ), ఇర్కిగూడెం- (జనరల్), కేతావత్‌తండా- (జనరల్), కొత్తపేటతండా- (జనరల్), పార్శునాయక్‌తండా- (జనరల్) మహిళ రిర్వేషన్లు ఖరారయ్యాయి.

ఎంపీటీసీకు రిజర్వేషన్లు ఇలా..

మండలంలోని 14 ఎంపీటీసీల స్థానాలకు గాను బొత్తలపాలెం - బీసీ(జనరల్),, కల్లెపల్లి- బీసీ (జనరల్),, కేశాపురం- బీసీ మహిళా, తాళ్లవీరప్పగూడెం- బీసీ మహిళ, తెట్టెకుంట- బీసీ జనరల్, దామరచర్ల-1- ఎస్టీ (జనరల్),, దామరచర్ల -2 ఎస్సీ (జనరల్),, దిలావర్‌పూర్- ఎస్టీ మహిళ, కొండ్రపోల్- ఎస్టీ(జనరల్),, వీర్లపాలెం- ఎస్టీ మహిళ, వాడపల్లి-1 ఎస్టీ మహిళ, వాడపల్లి-2 ఎస్టీ (జనరల్), కేజేఆర్ కాలనీ- జనరల్ (మహిళ), నర్సాపురం- జనరల్ ఖరారయ్యాయి.

అడవిదేవుపల్లి మండలంలో..

అడవిదేవులపల్లి : మండలంలోని ఐదు ఎంపీటీసీ స్థానాలకు అడవిదేవులపల్లి- 1 బీసీ (మహిళ), మొల్కచర్ల-బీసీ(జనరల్), బాల్నెపల్లి- ఎస్టీ(మహిళ), అడవిదేవులపల్లి-2 ఎస్టీ(జనరల్), ఉల్సాయిపాలెం- జనరల్

గ్రామ పంచాయతీలు..

అడవిదేవులపల్లి- బీసీ (జనరల్), బాల్నెపల్లి- బీసీ మహిళ, మొల్కచర్ల- బీసీ మహిళ, ముదిమాణిక్యం- బీసీ (జనరల్),, నడిగడ్డ- బీసీ (జనరల్), బంగారికుంటతండా-ఎస్టీ (జనరల్),, చాంప్లాతండా- ఎస్టీ మహిళ, చిట్యాల-ఎస్టీ (జనరల్),, గోన్యాతండా- ఎస్టీ జనరల్, జిలకరకుంట తండా- ఎస్టీ మహిళ, కొత్తనందికొండ- ఎస్టీ మహిళ, నల్లమెట్టుతండా -జనరల్ (మహిళ), ఉల్సాయిపాలెం - జనరల్

తిరుమలగిరి (సాగర్) మండలంలో..

తిరుమలగిరి(సాగర్) : మండలంలో మొత్తం 35 సర్పంచ్‌ల స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. అల్వాల- బీసీ (జనరల్),, జువ్విచెట్టుతండా - బీసీ (జనరల్),, నెల్లికల్ -బీసీ (మహిళ), నేతాపురం- బీసీ (జనరల్),, చిల్కాపురం- బీసీ (జనరల్),, తెట్టెకుంట - బీసీ(మహిళ), తిరుమలగిరి(సాగర్)- బీసీ (మహిళ), బోయగూడెం- ఎస్సీ (జనరల్),, కొంపెల్లి – ఎస్సీ (మహిళ), ఎల్లాపురం- ఎస్సీ(జనరల్),, బట్టువెంకన్నబావితండా- ఎస్టీ (మహిళ), చెంచువానితండా- ఎస్టీ (మహిళ), చింతలపాలెం– ఎస్టీ(జనరల్),, ధన్‌సింగ్‌తండా- ఎస్టీ (జనరల్), గోడుమడక- ఎస్టీ (మహిళ), జాల్‌తండా- ఎస్టీ (మహిళ), కీచ్యాతండా- ఎస్టీ జనరల్, మేగ్యాతండా- ఎస్టీ (జనరల్), నాగార్జునపేటతండా- ఎస్టీ (జనరల్),, నాయకునితండా- ఎస్టీ (మహిళ), పెద్దబావితండా- ఎస్టీ (మహిళ), పిల్లిగుండ్లతండా- ఎస్టీ (జనరల్),, రాజవరం- ఎస్టీ (జనరల్),, రంగుండ్ల- ఎస్టీ (జనరల్),, సపావత్‌తండా- ఎస్టీ (జనరల్), శ్రీరాంపురం- ఎస్టీ (మహిళ), సుంకిశాలతండా-ఎస్టీ (జనరల్), తూటిపేటతండా- ఎస్టీ (మహిళ), ఎల్లాపురంతండా- ఎస్టీ (మహిళ), ఎర్రచెర్వుతండా- ఎస్టీ (మహిళ), గర్కనెట్‌తండా- జనరల్, గట్టుమీదితండా- జనరల్ (మహిళ), సీత్లాతండా- జనరల్, తిమ్మాయిపాలెం-జనరల్ (మహిళ), తునికినూతల - జనరల్ స్థానాలకు ఖరారు అయింది.

ఎంపీటీసీ స్థానాలకు...

తిరుమలగిరి(సాగర్)- బీసీ (జనరల్),, నాయకునితండా- బీసీ (మహిళ), నెల్లికల్ - బీసీ (జనరల్),, రాజవరం- ఎస్టీ (జనరల్),అల్వాల- ఎస్టీ (జనరల్),, చింతలపాలెం- ఎస్టీ (మహిళ), కొంపెల్లి- ఎస్టీ మహిళ, నేతాపురం- ఎస్టీ (జనరల్), రంగుండ్ల- జనరల్, గర్కనెట్‌తండా- జనరల్ (మహిళ), తిమ్మాయిపాలెం- జనరల్.

పెద్దవూర మండలంలో..

పెద్దవూర : మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వెల్మగూడెం, పెద్దవూర బీసీ (మహిళ)లకు కేటాయించగా పోతునూరు, తుంగతుర్తి బీసీ (జనరల్),, బట్టుగూడెం- ఎస్సీ (జనరల్), పెద్దగూడెం - ఎస్సీ(మహిళ), పులిచర్ల, చలకుర్తి ఎస్టీ (జనరల్), కుంకుడు చెట్టుతండా- ఎస్టీ(మహిళ), ఉట్లపల్లి- జనరల్, పర్వేదుల- జనరల్ (మహిళ)లకు ఖరారు చేశారు.

గ్రామపంచాయతీలకు

చలకుర్తి, కుంకుడుచెట్టుతండా, పోతునూరు, శిరసనగండ్ల, తుంగతుర్తిలకు బీసీ (జనరల్),, కోమటికుంటతండా, నాయనవానికుంటతండా, పెద్దగూడెం, పెద్దవూర, తెప్పలమడుగులో బీసీ (మహిళ), కొత్తలూరు, సంగారంలకు ఎస్సీ (జనరల్),, బసిరెడ్డిపల్లి, పిన్నవూరలో ఎస్సీ మహిళ, పూల్యతండా, ఉట్లపల్లి, చింతపల్లి, పొట్టివానితండా, పులిచర్లల్లో ఎస్టీ జనరల్, బట్టుగూడెం, గేమ్యానాయక్‌తండా, జయరాంతండా, పర్వేదులలో ఎస్టీ మహిళ, గర్నెకుంట, లింగంపల్లి, నీమానాయక్‌తండాల్లో జనరల్, పాల్తీతండా, వెల్మగూడెంలలో జనరల్ (మహిళ)కు ఖరారైంది.

మాడ్గులపల్లి మండలంలో..

మాడ్గులపల్లి : మండలంలో పది ఎంపీటీసీ స్థానాలకుగాను చెర్వుపల్లి- బీసీ (జనరల్), పాములపాడు- బీసీ (మహిళ), అభంగాపురం - బీసీ (మహిళ), కుక్కడం- బీసీ (జనరల్),, మాడ్గులపల్లి- ఎస్సీ(జనరల్), ఆగామోత్కూర్-ఎస్సీ (మహిళ), తోపుచర్ల- ఎస్టీ జనరల్, బొమ్మకల్- జనరల్, ధర్మాపురం- జనరల్ (మహిళ), కన్నెకల్- జనరల్. పంచాయతీలో ఇలా. బొమ్మకల్- బీసీ (మహిళ,) చెర్వుపల్లి- బీసీ (జనరల్),, ధర్మాపురం- బీసీ (జనరల్),, గండ్రవానిగూడెం- బీసీ (మహిళ), గారెకుంటపపాలెం - బీసీ (జనరల్), ఇస్కబావిగూడెం - బీసీ (జనరల్),కేశవాపురం- బీసీ (మహిళ), మాచనపల్లి- బీసీ (జనరల్),మాడ్గులపల్లి- బీసీ (జనరల్), పాములపాడు- బీసీ(మహిళ), సీత్యాతండా-బీసీ(మహిళ), తోపుచర్ల- బీసీ (మహిళ), భీమనపల్లి- ఎస్సీ (జనరల్),, గుర్రప్పగూడెం- ఎస్సీ (జనరల్),కల్వలపాలెం-ఎస్సీ (మహిళ), కుక్కడం- ఎస్సీ (మహిళ), అభంగాపురం- ఎస్టీ(జనరల్), గజలాపురం- ఎస్టీ (జనరల్), ఇందుగుల-ఎస్టీ (మహిళ), ఆగామోత్కూర్ -జనరల్ (మహిళ), చిరుమర్తి- జనరల్ (మహిళ), దాచారం- జనరల్, గోపాలపురం-జనరల్, కన్నెకల్- జనరల్, కొత్తగూడెం- జనరల్ (మహిళ), నారాయణపురం- జనరల్, పూసలపాడు, జనరల్, పోరెడ్డిగూడెం- జనరల్ మహిళ.

కొండమల్లేపల్లి మండలంలో..

కొండమల్లేపల్లి : మండలంలోని 9 ఎంపీటీసీ స్థానాలు, 27 గ్రామపంచాయతీకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. మండలంలో గతంలో 9 ఎంపిటిసి స్థానాలు ఉండగా గ్రామపంచాయతీల పునర్విభజన అనంతరం 27 గ్రామపంచాయతీలుగా స్థానాను ఖరారు చేశారు. గుమ్మడవెల్లి,చింతకుంట్ల, ఎస్టీ (మహిళ) చిన్నఅడిశర్లపల్లి ఎస్టీ(జనరల్), కొండమల్లేపల్లి-1 బీసీ (మహిళ), కొండమల్లేపల్లి-2 ఎస్టీ (జనరల్), కొల్‌ముంతలపహాడ్, పెండ్లిపాకల బీసీ(జనరల్), గాజీనగర్ జనరల్(మహిళ), చెన్నారం జనరల్

గ్రామ పంచాయతీలు

జానిగానితండా, దంజిలాల్‌తండా, గౌరికుంటతండా, గుడితండా, గుర్రపుతండా, కేశ్యతండా, రమావత్ తండా, చెన్నారం ఎస్టీ (మహిళ), చెన్నంనేనిపల్లి దోనియాల, ఎస్సీ(జనరల్) గుమ్మడవెల్లి ఎస్సీ(మహిళ) ఫకీర్‌పురం, చింతకుంట్ల, పెండ్లిపాకల బీసీ (జనరల్) కొత్తబావి, చింతచెట్టుతండా బీసీ (మహిళ), వర్ధమానిగూడెం (జనరల్ మహిళ)

కొండమల్లేపల్లి వార్డుల ఇలా..

కొండమల్లేపల్లి పట్టణంలోఇ 14 వార్డులు ఉన్నాయి 1, 3వ వార్డు జనరల్ (మహిళ) 2,6, 13వ వార్డులు జనరల్, 4,5,7వ వార్డులు బీసీ(మహిళ), 8,9,11వ వార్డులు బీసీ(జనరల్), 10వ వార్డు ఎస్టీ (జనరల్), 12వ వార్డు ఎస్సీ (మహిళ), 14వ వార్డు ఎస్సీ (జనరల్)

లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శనీయం

● నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ ● ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ● బాపూజీ విగ్రహానికి, చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



హాలియా : కొండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

హాలియా,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి):ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ని పురస్కరించుకుని హాలి యాలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కాంగ్రెస్ అనుముల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అంకతి సత్యం, కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణగౌడ్, మిట్టపల్లి వాసులు, గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, రావుల రాంబాబు, వెంపటి శ్రీనివాస్, సపావత్ పాండునాయక్, చెరుపల్లి ముత్యాలు, ఉంగరాల శ్రీను, మజారుద్దీన్, నకిరేకంటి సైదులు, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కోట నాగిరెడ్డి, గద్దె నాగరాజు, పొదిల కృష్ణ, అన్వర్, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, యడవెల్లి సోమశేఖర్, సర్దార్‌నాయక్, మదన్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, శ్రీనివాస్, లింగయ్య, యాదగిరి, సుధాకర్ రెడ్డి, నర్సింహ, కోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

● మిర్యాలగూడ టౌన్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమ వారధి అని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన విగ్రహాని కి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మా ట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసం జీవితాన్ని దా పోశారని, తొమ్మిది పదులు నిండిన వయసులో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడరని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సం ఘాల నేతలు గాదగోని మహేష్‌గౌడ్, బంటు వెంకటేశ్వరు పాల్గొన్నారు.

● చింతపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి తహసీల్దార్ రమాకాంత్‌శర్మ ప్రముఖులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరావు, డిప్యూటీ తహసీల్దార్ హర్షద్, సిబ్బంది పాల్గొన్నారు.

● దేవరకొండ :దేవరకొండలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి , చిత్రపటాలకు పూలమాల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చొల్లేటి భాస్కరచారి, అంకం చంద్రమౌళి, లక్ష్మణ్‌నాయక్, భాష, శ్యాంసన్, బిక్షమయ్య, వీరయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ ఖిల్లాకు సుదీర్ఘ చరిత్ర



దేవరకొండ ఖిల్లా చరిత్రను వివరిస్తున్న ఎన్‌వీటీ

దేవరకొండ, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఖిల్లాకు 750 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర ఉందని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ (ఎన్.వెంకటేశ్వర్లు) అన్నారు. శనివారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి దేవరకొండ ఖిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పర్యాటక స్థలాలను కాపాడుకోవాలని, వాటి చరిత్ర తెలుసుకోవాలని విద్యార్థులను కోరారు. దేవరకొండ ఖిల్లాలోని పూర్ణ కుంభం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార చిహ్నమని గుర్తు చేశారు.దేవరకొండ నియోజకవర్గం లో దేవరకొండ ఖిల్లాతోపాటు డిండి, దేవరచర్ల, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, వైజాగ్‌కాలనీ, కాచరాజుపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, బొర్రగుహలు చూడదగిన ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తాళ్ల శ్రీధర్ గౌడ్, కృష్ణకిషోర్, శ్యాంసన్, చైతన్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల నిర్ణయం చరిత్రాత్మకం

● కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణ

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల పెంపు చరిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేయడం గొప్ప విషయమన్నారు. బీసీల మనుసుల్లో చెరగని ముద్రవేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దశాబ్దకాలం రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం అడుగడుగునా బీసీలను వంచనకు గురి చేయగా కాంగ్రెస్ వెనుకబడిన తరగతులకు హస్తం అందించిదన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, ఎం వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, వీరన్న పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా



కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్, మెప్మా సమభావన సంఘాల లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. బీసీలకు జీవో నంబర్ 9 ద్వారా 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పూనుకున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలు పేదలకు అన్నివిధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు అనంతరం ఎమ్మెల్యే తన సతీమణి బత్తుల మాధవితో కలిసి 70 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి పట్టుచీరె, పండ్లు, సారెలతో సత్కరించారు. ఈ సందర్భంగా 400 మంది లబ్ధిదారులకు రూ.4.64 కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. 250 మంది లబ్ధిదారులకు రూ. 90.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద 19 మహిళా సంఘాలకు రూ .3.64 కోట్ల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేష్, సీడీపీవోలు మమత, చంద్రకళ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట



డిండి : ఏటీసీని ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

హాలియా,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ అన్నారు. హాలియాలో రూ. 40 కోట్లతో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్‌ను వారు ప్రారం భించి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు ప్రాముఖ్యతను ఇస్తూ సాంకేతిక విద్యతోనే యువతకు ఉపాధి సాధ్యమని భావించి ప్రభుత్వం, టాటా కంపెనీ సంయుక్తంగా ఏటీసీ సెంటర్‌లను ఏర్పాటు చేసిందన్నారు. దీంతో యువకులు నూతన టెక్నాలజీని నేర్చుకొని స్వయం ఉపాధి పొందడానికి దోహదపడుతుందన్నారు.నల్లగొండ పార్ల మెంట్ పరిధిలో 4 ఏటీసీ సెంటర్లు ఏర్పాటు చేశామని యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఎంపీ, ఎమ్మెల్సీ ఏటీసీ సెంటర్‌లో ఉన్న ఆధునాతన పరికరాలను, ఇంజన్లను, మోటర్లు, ఎలక్ట్రిక్ వెహికల్స్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుంద`హరు వెంకట్‌రెడ్డి, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, ఇరిగి పెద్దులు, వెంపటి శ్రీనివాస్, కమిషనర్ రామదుర్గారెడ్డి, తహసీల్దార్ రఘు, గౌని రాజారమేష్‌యాదవ్, పిల్లి ఆంజనేయులు, జూపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏటీసీ శిక్షణతో ఉపాధి : ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. డిండిలో రూ.44 కోట్లతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఆర్డీవో రమణారెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు దోహదపడుతాయని తెలిపారు. డిండి ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వసతిగృహం ఏర్పాటు చేసే బాధ్యత తనదని చెప్పారు. ఇందుకోసం ఐదు ఎకరాల భూమిని చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపల్ రాధాకృష్ణ, దొంతినేని వెంకటేశ్వరరావు, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, రాంకిరణ్, పోలం లక్ష్మణ్, బిశైలేజ్, నూకం వెంకటేష్, పోల వెంకటేష్, లక్‌పతినాయక్, నాగేశ్వర్‌రావు, తుమ్మల లక్మారెడ్డి, గడ్డమీది సాయి, ఎంఏ.కలీం, రేక్యానాయక్ పాల్గొన్నారు.

మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దేవరకొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

దేవరకొండ, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో మునిసిపల్‌శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించి మాట్లాడారు అనంతరం మహిళలు బతుకమ్మ ఆటలు, పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడారు. ఎమ్మెల్యే బాలునాయక్‌ను మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, మెప్మా, ఆశావర్కర్లు, అధికారులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు ఖరారు

(5వపేజీ తరువాయి)

మహిళకు 3, ఎస్సీ (జనరల్) 3 సీట్లు, బీసీ మహిళలకు 7, బీసీ (జనరల్)కు 7 సీట్లు కేటాయించగా, జనరల్ మహిళా కోటాలో నాలుగు సీట్లు, జనరల్ కోటాలో నాలుగు సీట్లు కేటాయించారు. 33 ఎంపీపీ పదవులకు 16 మహిళలకు రిజర్వ్ చేశారు. ఎస్టీ మహిళకు 2, ఎస్టీ (జనరల్)కు 3, బీసీ మహిళకు 7, బీసీ (జనరల్) 7, ఎస్సీ మహిళకు 3, ఎస్సీ (జనరల్) 3, జనరల్ మహిళా కేటగిరీలో 4, జనరల్ కింద 4 ఎంపీపీ స్థానాలు కేటాయించారు.

కొనసాగుతున్న దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

దేవరకొండ, హాలియా,సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు పలు మండలాల్లో కొనసాగుతున్నాయి. దేవరకొండ వాసవికన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాతను శాకాంబరి, శ్రీవన దుర్గ అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. హాలియా మున్సిపాలిటీ బొడ్రాయి బజార్‌లో నవగణపతి యూత్, బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ శనివారం పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద కుంకుమార్చన నిర్వహించారు.



దేవరకొండలో..

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : ఓజీ, వెంకటేశ్వర: మిరాయ్, రాఘవ: ఓజీ, విట్రోస్: ఓజీ, కిష్కింధపురి, మిరాయ్, దక్ష, భద్రకాళి, దేవరకొండ : మనోజ్ : లిటిల్ హార్ట్స్, మైత్రి వెంకటేశ్వర : మిరాయ్